/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
14-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 220
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, సోమవారం, తిథి : త్రయోదశి ఉ.10.25 వరకు, నక్షత్రం: పునర్వసు, ఉ :11.07 వరకు, వర్జ్యం: సా.08.04-09.51 వరకు, దుర్ముహూర్తం: మ.12.46-01.36 వరకు, రాహుకాలం: ఉ.07.37-09.11 వరకు



## ఇకపై సైరన్లకు స్వస్తి..

## త్వరలో కొత్త పాలసీ

### సైరన్ స్థానంలో భారతీయ సంగీతం..

శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచడం ఎంతో ముఖ్యం

వీఐపీ వాహనాలపై ఉండే రెడ్ లైట్ సంస్కృతికి ముగింపు

శబ్ద కాలుష్యం నుంచి ప్రజలకు ఉపశమనం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

వివరాలు.. 2లో

## మహారాష్ట్ర ఆసుపత్రిలో మరణ దారుణాలు



వివరాలు.. 6లో

24గంటల వ్యవధిలో 18మంది మృతి..

థానేలో ప్రభుత్వాసుపత్రి వద్ద భారీగా పోలీసులు

పరిస్థితిపై సీఎం ఆరా.. దర్యాప్తునకు కమిటీ!

## నాకు పోరాటం నేర్పింది

# ఉత్తరాంధ్రే



మూడేళ్ళలో వైజాగ్ ఐటీకి వైభవం తెస్తా

గాజువాకలో జనసేన జెండా ఎగరడం ఖాయం

పార్టీ నడపడానికి సినిమాలే నాకు ఇంధనం

విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో చూపిస్తా : పవన్ కల్యాణ్

ఉత్తరాంధ్ర, విశాఖ కోసం ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటా : పవన్

**గాజువాక, ఆగస్టు 13 (మనం న్యూస్):**

వచ్చే ఎన్నికల్లో గాజువాకలో జనసేన జెండా ఎగురుతుందని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి మూడో విడత యాత్రలో భాగంగా ఆదివారం గాజువాకలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. ఇక్కడి ప్రజాదరణ చూస్తుంటే గాజువాకలో తాను ఓడిపోయినట్టు భావించడం లేదన్నారు. పోరాటం ఎలా చేయాలో ఉత్తరాంధ్ర నేర్పించిందన్నారు. విశాఖ ఉక్కు మీద పోరాటం చేస్తుంటే సీఎం ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. వైజాగ్ ఎంపీ ఒక రౌడీషీటర్ అని పవన్ ఆరోపించారు. ఒక రౌడీషీటర్‌ను వైజాగ్ ఎంపీగా గెలిపించారని.. అటువంటి ఎంపీ ప్రధాని దగ్గరకు వెళ్లి స్టీల్ ప్లాంట్ ను కాపాడగలరా అని దుయ్యబట్టారు. విశాఖ ఉక్కు కోసం భూములు ఇచ్చిన రైతులు పరిహారం రాక ఇప్పటికీ ఆలయాల్లో ప్రసాదాలు తిని బ్రతకలిసిన పరిస్థితి ఏర్పడిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. తనకు పోరాటం నేర్పింది ఉత్తరాంధ్ర అని తెలిపారు. మరోవైపు 2024లో గాజువాకలో జనసేన జెండా ఎగరడం ఖాయమని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. ఓడిపోయిన ఒక నాయకుడికి గాజువాకలో ఇంత ఆదరణ లభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గాజువాకను తాను ఎప్పుడు వదల్లేదని.. తాను ఓడిపోవడం తప్ప తప్పు చేయలేదని పవన్ అన్నారు. జనసేన ఆశయానికి ప్రజలు అండగా ఉంటారనేది ఎప్పటికప్పుడు మీ ఆదరణ నిరూపిస్తోందని ఆయన పేర్కొన్నారు. కేసులున్నోడికి, మర్డర్లు, లూటీలు చేయించేవాడికి ధైర్యం ఉండదని పవన్ కళ్యాణ్ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఎంతో మంది బలిదానాలతో స్టీల్ ప్లాంట్ ఏర్పడింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. స్టీల్ ప్లాంట్ కోసం 26వేల ఎకరాలు ఇచ్చారు. స్టీల్ ప్లాంట్‌కు భూమి ఇచ్చిన వారిలో ఇంకా సగం మందికి పరిహారం రాలేదు. ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన వారు రోడ్డున పడ్డారు. ప్రజల కోసం నిలబడలేని వాళ్లు రాజకీయాల్లోకి రావొద్దు. 2018లో ఇక్కడి వైసీపీ ఎంపీపై రౌడీషీట్ ఉంది. ఇలాంటి వారిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే స్టీల్ ప్లాంట్ కోసం పోరాడగలరా?

..మిగతా 2లో



వేడుకలకు 1800మంది

## ప్రత్యేక అతిథులు

సెల్ఫీలు పంపండి..

## బహుమతులు అందుకోండి..!

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సెల్ఫీ పాయింట్లు..

ప్రత్యేక అతిథుల్లో మహిళలు

దేశ రాజధానిలోని 12 ప్రదేశాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు

ఎర్రకోట వద్ద జరిగే వేడుకలను వీక్షించడానికి ప్రతి రాష్ట్రంనుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన 75 జంటలను కూడా ఆహ్వానించినట్లు ప్రకటన..

6



## ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

నేటి రాత్రి నుంచి ఆగస్టు 15 వరకు

భారీ వాహనాలను ఢిల్లీ సరిహద్దులో నిలిపివేత

వివరాలు.. 2లో

## ఏపీలో నిరంకుశ పాలన..

# జోక్యం చేసుకోండి



జగన్ 'విధ్వంసక పాలన'ను ఆవిష్కరించారు

ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, న్యాయ, కేంద్ర సంస్థలపై దాడులను వివరిస్తూ.. 9 పేజీల లేఖ

రాష్ట్రపతి, ప్రధానికి చంద్రబాబు లేఖ

**అమరావతి, ఆగస్టు 13 (మనం న్యూస్):** ఏపీలో హింస, నిరంకుశ పాలన, అరాచకాలను జరుగుతున్నాయంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. తనపై దాడుల విషయమై సీబీఐ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ప్రోత్సాహంతోనే తనపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై తనకున్న విశేషాధికారాలతో రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో తీవ్రమైన, అసాధారణ పరిస్థితులు ఉన్నాయని వివరించారు. మానవ హక్కుల ఉల్లంఘనలు, రాజ్యాంగ సంస్థల విధ్వంసం, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, న్యాయ, కేంద్ర సంస్థలపై దాడులను వివరిస్తూ ఆయన 9 పేజీల లేఖ రాశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ మోహన్ రెడ్డి తన 'విధ్వంసక పాలన'ను ఆవిష్కరించారని చంద్రబాబు మండిపడ్డారు. ప్రజా వేదికను కూల్చివేయడం సహా ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధాని అమరావతిని వినాశకర నిర్ణయాలతో నాశనం చేశారని దుయ్యబట్టారు. మతిస్థిమితం లేని వ్యక్తిగా సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశాయని తీవ్రంగా

..మిగతా 2లో

## బాబును సీఎం చేసేందుకే

# పవన్ తాపత్రయం

ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం దోచేసింది

వారాహి ఎక్కి పవన్ పిచ్చి కూతలు కూస్తున్నారు

పవన్‌కళ్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు విమర్శలు



**అమరావతి, ఆగస్టు 13 (మనం న్యూస్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. వారాహి ఎక్కి పవన్ పిచ్చి కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. మంత్రి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. పవన్, చంద్రబాబు ఇద్దరిలో అసహనం కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం దోచేసిందని.. పట్టిసీమ పేరుతో కూడా దోపిడీ చేశారని మంత్రి తెలిపారు. దోపిడీ కోసమే చంద్రబాబు ప్రాజెక్టులను ప్రారంభించారని మంత్రి ఆరోపించారు. అంతేకాకుండా.. పవన్ కళ్యాణ్ ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మంచి చేయాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదని.. ప్రాజెక్టుల సందర్శన పేరుతో హడావుడి చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. చంద్రబాబు ప్రాజెక్టులను సందర్శించాక వర్షాలు ఆగిపోయాయని మంత్రి సెటైర్లు వేశారు. అంతేకాకుండా.. ఇరిగేషన్ ప్రాజెక్టులను దోపిడీ చేసిన దుర్మార్గుడు చంద్రబాబు అంటూ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ దండుపాళ్యం బ్యాచ్ అంటూ

..మిగతా 2లో



వివరాలు.. 2లో

## దేశాభివృద్ధి కోసం యువత అంకితమవ్వాలి

దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగరవేయాలి

భావి తరాలకు దేశం గొప్పతనాన్ని తెలపాలి

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం : అమిత్ షా

## కేంద్రంతో కాకపోతే పుతిన్‌తో చెప్పుకో..



పవన్ వారాహి యాత్రలో ముఖ్యమంత్రిపై విషం, విద్వేషం కనిపిస్తోంది

పవన్‌కు మంత్రి అమర్నాథ్ సవాల్

**అమరావతి, ఆగస్టు 13 (మనం న్యూస్):** జనసేనాధిపతి పవన్ కళ్యాణ్‌పై మంత్రి అమర్నాథ్ మరోసారి ధ్వజమెత్తారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పవన్ వారాహి యాత్రలో ముఖ్యమంత్రిపై విషం, విద్వేషం కనిపిస్తోందన్నారు. ప్రజలను తప్పు దారి పట్టించే

..మిగతా 2లో



# విద్యలో ఏపీ టాప్

చరిత్ర తిరగరాసిన సీఎం జగన్..

దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ అతి ఉత్తమం

విద్యాబోధన, సంస్కరణలలో ఏపీ విధానాలు భేష్

విద్యకు సంబంధించి 10 సంక్షేమ పథకాలు


ఏకంగా రూ.66722 కోట్లను కేటాయించిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం

వివరాలు.. 2లో

## పవన్ కంటే కేఏ పాల్ 100 శాతం బెటర్

నన్ను రాజీనామా చెయ్యమని చెప్పడానికి పవన్ ఎవరు?

ఎంపీ ఎంవీవీ ఫైర్



**అమరావతి, ఆగస్టు 13 (మనం న్యూస్):** జనసేనాని పవన్ కళ్యాణ్ తనపై చేసిన విమర్శలకు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నన్ను రాజీనామా చెయ్యమని చెప్పడానికి పవన్ ఎవరు? అని ప్రశ్నించారు. దమ్ముంటే తనపైపై ఎంపీగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. గాజువాకలో తుక్కు తుక్కుగా ఓడిపోయినోడివి నువ్వా నా గురించి మాట్లాడేదని మండిపడ్డారు. ఓడిపోయిన తర్వాత ఒక్క రోజు కూడా గాజువాక రాని నువ్వా

..మిగతా 2లో

### మంచిమాట

గడ్డివామును తగలబెట్టడం వలన సముద్రం వేడెక్కలేదు. ఎవరో విమర్శించారనో, హేళన చేశారనో ఉన్నతుల మనస్సు కలత చెందదు.

శుభోదయం

## ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి రానున్నాయి. నోయిడా, ఘజియాబాద్‌లో నుంచి ఢిల్లీ వైపు వచ్చే భారీ వాహనాల ప్రవేశంపై సోమవారం రాత్రి నుంచి ఆగస్టు 15 వరకు ఆంక్షలు ఉంటాయని, ఈ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తామని ఆదివారం ఢిల్లీ ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. మరోవైపు ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ జామ్ కాకుండా చూడటానికి సుమారు 3,000 మంది ట్రాఫిక్ పోలీసులను నియమించారు. దేశ రాజధానిలోని ప్రధాన జంక్షన్లు, ఎర్రకోటకు వెళ్లే రహదారులపై ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేయనున్నారు. ఆగస్టు 14 రాత్రి 10 గంటల నుండి భారీ వాహనాలను ఢిల్లీ సరిహద్దులో నిలిపివేయనున్నారు. అనంతరం ఆగస్టు 15న కార్యక్రమం ముగిసిన తర్వాత లోపలికి పంపించనున్నట్లు స్పెషల్ కమిషనర్ పోలీసు (ట్రాఫిక్) ఎస్ఎస్ యాదవ్ తెలిపారు. అంతేకాకుండా.. జేఎల్ఎన్ మార్గ్, బహదూర్ షా జఫర్ మార్గ్, రింగ్ రోడ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎర్రకోట సమీపంలో వాహనాల రాకపోకలను నియంత్రిస్తామన్నారు. మరోవైపు ఆంక్షల దృష్ట్యా.. నిత్యావసర సేవలపై ఎలాంటి ప్రభావం పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎర్రకోట చుట్టూ భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి.. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేయనున్నట్లు స్పెషల్ కమిషనర్ పోలీసు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో నిర్వహించే వేడుకలకు హాజరయ్యేందుకు వివిధ దేశాల నుంచి వచ్చే సామాన్య ప్రజలు, దౌత్యవేత్తలు రానున్నారు. వారి కోసం పార్కింగ్ ఏర్పాట్లు కూడా చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఇకపై సైరన్లకు స్వస్తి..

పుణె, ఆగస్టు 13 : మంత్రులు, వీఐపీల కార్లకు ప్రోటోకాల్లో భాగంగా సైరన్ ఉంటుంది. రోడ్లపై సైరన్ మోతతో వాహనాలు వెళుతుంటే.. అందులో ఎవరో వీఐపీ వెళుతున్నారని, పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేస్తారు. కానీ, ఈ సైరన్ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. వీఐపీలు వాహనాల్లో లేకపోయినా.. ట్రాఫిక్ కష్టాల నుంచి తప్పించుకునేందుకు సైరన్ మోగిస్తున్నారు. మరికొందరు అనుమతి లేకుండా తమ వాహనాలకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల సామాన్యులు ఇబ్బందులకు గురవడంతోపాటు శబ్దకాలుష్యం పెరుగుతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు, వాహనాల సైరన్ మోతను వినసొంపుగా మార్చేందుకు కొత్త విధివిధానాలను రూపొందిస్తున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్లతో కలిసి పుణెలోని చాందినీ చౌక్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచడం ఎంతో ముఖ్యం. వీఐపీ వాహనాలపై ఉండే రెడ్ లైట్ సంస్కృతికి ముగింపు పలికే అవకాశం నాకు లభించింది. ఇప్పుడు వీఐపీ వాహనాల్లో సైరన్ కూడా తొలగించాలనుకుంటున్నాం. ఇందు కోసం కొత్త విధివిధానాలను రూపొందిస్తున్నాం. సైరన్‌కు బదులుగా భారతీయ సంగీత వాయిద్యాలైన పిల్లనగ్రోవి, తబలా, వయోలిన్, శంఖం వంటి వాటి ద్వారా రూపొందించిన శబ్దం వినపడేలా మార్పులు చేసేందుకు నిబంధనలు సిద్ధం చేస్తున్నాం. శబ్ద కాలుష్యం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడమే దీని ముఖ్య ఉద్దేశం అని నితిన్ గడ్కరీ తెలిపారు.

## దేశాభివృద్ధి కోసం యువత అంకితమవ్వాలి

అహ్మదాబాద్, ఆగస్టు 13 : భారత్‌ను గొప్ప దేశంగా మార్చేందుకు రాబోయే 25 ఏళ్లలో యువత దేశాభివృద్ధి కోసం అంకితం కావాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో కలిసి అమిత్ షా అహ్మదాబాద్ మున్సిపల్ స్టేడియంలో తిరంగా యాత్రను ప్రారంభించారు. ప్రధాని మోడి విజ్ఞప్తి మేరకు ఆగస్టు 15నాడు దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగరవేయాలని షా కోరారు. ఆగస్టు 15, 2022 నుంచి ఆగస్టు 15, 2047 వరకు (25 ఏళ్ల పాటు) దేశ ప్రజలంతా హర్ ఘర్ తిరంగాను నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ కాల్'ను దేశ ప్రజలు ఆగస్టు 15, 2047 వరకు నిర్వహించాలి. యువతకు అమృత్ కాల్ ఎంతో ముఖ్యమైన సమయం. బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం అప్పట్లో దేశ స్వాతంత్ర్యం కోసం 90 ఏళ్లపాటు దేశ యువత పోరాడినట్లే.. ఇప్పటి యువత 2047 నాటికి భారత్‌ను గొప్ప దేశంగా నిలిపేందుకు తమను తాము దేశానికి అంకితం చేసుకోవాలి. 1857 నుంచి 1947 వరకు 90 ఏళ్ల పాటు చేసిన పోరాట ఫలితంగానే నేడు ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ముందుకు సాగుతోంది'' అని అమిత్ షా తెలిపారు. కేంద్రం చేపట్టబోయే మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం.. భారత్ స్వయం సమృద్ధి కలిగిన దేశంగా మారేందుకు తోడ్పడుతుందని అమిత్ షా అన్నారు. అలాగే, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం.. భారత్ దేశం సాధించిన అభివృద్ధిని, భావి తరాలకు దేశం గొప్పతనాన్ని తెలిసేలా చేస్తుందని చెప్పారు. దేశంలోని ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తే.. దేశం మొత్తం తిరంగామయం అవుతుందని పేర్కొన్నారు.

## 2024లో గన్నవరం నుంచి పోటీ చేయటం ఖాయం

కృష్ణా, ఆగస్టు 13 (మనం న్యూస్): కృష్ణా జిల్లా గన్నవరంలో వైసీపీ నేత యార్లగడ్డ వెంకట్రావ్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఆత్మీయ సమావేశానికి రాకుండా కొందరు బెదిరించారని తెలిపారు. మరోవైపు వైసీపీ అధికారంలో ఉన్న వైసీపీ కార్యకర్తలపై కేసులు తీయలేదని యార్లగడ్డ ఆరోపించారు. జగన్ తమ రాజకీయ భవిష్యత్ కు భరోసా ఇచ్చి గన్నవరం తీసుకువచ్చారని.. తాను రాక ముందు ఇక్కడ పార్టీ పరిస్థితి ఏంటో ఇక్కడ వారికే బాగా తెలుసని యార్లగడ్డ పేర్కొన్నారు. అయితే గత ఎన్నికల్లో దురదృష్టం, విధి వంచించటం వల్ల ఓడి పోయానని యార్లగడ్డ పేర్కొన్నారు. టెన్త్ క్లాస్ చదువుకునే రోజుల్లోనే తాను ఎమ్మెల్యే అవ్వాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే తాను ఎమ్మెల్యేగా ఓడినా.. పార్టీ అధికారంలో ఉందని నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిద్దాం అనుకున్నట్లు పేర్కొన్నారు. తాను 2024లో గన్నవరం నుంచి పోటీ చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. వంశీతో తనకు ఎలాంటి తగాదాలు లేవని.. కాదంటే వంశీతో కలిసి పనిచేయలేనన్నట్లు తాను సీఎం జగన్ కి చెప్పానన్నారు. వైసీపీ అభ్యర్థిగా తాను పోటీ చేయటం వల్లే వంశీకి శత్రువుగా మారానని తెలిపారు. అయితే తనను విజయవాడ ఎంపీ కి ఇంఛార్జిగా వెళ్ళాలని పార్టీ పెద్దలు కోరారని.. తాను మాత్రం గన్నవరంలోనే ఉంటానని చెప్పానని అన్నారు. వైసీపీకి తానే ముందు వచ్చానని.., తననే ముందు గుర్తించాలని జగన్ ను కోరుతున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. తనను క్రాస్ రోడ్డులో వదలనన్న జగన్.. ఇప్పుడు నడిరోడ్డు మీద ఉన్నట్లు యార్లగడ్డ ఆరోపించారు. మరోవైపు తనను దుట్టా రామచంద్రరావు డొక్క చించి డోలు కడతారని తిట్టినా పార్టీ స్పందించలేదని తెలిపారు.

# నాకు పోరాటం నేర్పింది ఉత్తరాంధ్రే



(మొదటిపేజీ తరువాయి)

కేసులున్న వాడికి ధైర్యం రాదు. వైసీపీ నేతలకు పార్లమెంట్లో ప్లకార్డు ప్రదర్శించే దమ్ముందా? నిస్వార్థంగా ప్రజల కోసం నిలబడేవారికే ధైర్యం ఉంటుంది. ఉత్తరాంధ్ర, విశాఖ కోసం ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటా. ఆంధ్రా ఎంపీలంటే ఢిల్లీలో చులకన భావన ఉంది. దోపిడీ చేసి ఎంపీలు అయ్యారని కేంద్ర పెద్దలకు తెలుసు. జనసేన తరపున ఎంపీ లేకపోయినా.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయొద్దని అమిత్ షాకు చెప్పా. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను పరిశ్రమగా చూడొద్దు.. భావోద్వేగాలతో కూడుకున్నదని వివరించా అని పవన్ కల్యాణ్ తెలిపారు.

### ప్రజల మద్దతు లేకపోతే నేనేం చేయలేను..

స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేక దష్టి సారించాలని కేంద్రాన్ని కోరా. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఒక్క ఎంపీ కూడా విశాఖ స్టీల్‌కు సొంత గనులు కేటాయించాలని అడగలేదు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని ఢిల్లీ పెద్దలకు చెప్పా. ఏ పదవీ లేని నేనే ప్రధాని, హోం మంత్రి వద్దకు వెళ్తున్నా. స్వార్థం లేకుండా ఉంటే ప్రధాని, హోం మంత్రి అన్నీ వింటారు. వచ్చే ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి. ప్రజల మద్దతు లేకుంటే నేనేం చేయలేను. గంగవరం పోర్టు వద్ద పోలీసు కాల్పుల్లో మత్స్యకారుడు చనిపోయారు. కానీ, పోర్టు నిర్వాసితులకు ఇంకా న్యాయం చేయలేదు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించరా? ఆస్తులు అమ్ముకునేందుకా ప్రజలు మిమ్మల్ని సీఎంగా ఎన్నుకున్నది. జగన్‌ను.. మరో 6 నెలలు ప్రజలు భరించాలి. విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఎలా ఉంటుందో చూపిస్తా అని పవన్ కల్యాణ్ అన్నారు.

తాను ప్రధాని, హోమ్ మంత్రి కాళ్ళ మీద పడైన స్టీల్ ప్లాంట్ సాధించగలనన్నారు. ఆంధ్రా ఎంపీలంటే దోపిడీదారులనే అభిప్రాయం ఢిల్లీ పెద్దల్లో ఉందని పవన్ చెప్పారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం తాను ఢిల్లీ పెద్దలను ఒప్పించే ప్రయత్నం చేస్తానని.. స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు, పార్టీలు కలిసి వస్తే ఐరన్ ఓర్ సొంత గనులు కేటాయించే వరకు బాధ్యత తీసుకుంటానని తెలిపారు. గంగవరం పోర్టు వల్ల నిర్వాసితులను ఆదుకోవాలసిన బాధ్యత జగన్మోహన్ రెడ్డికే ఎక్కువని.. ప్రభుత్వంపై ప్రజల్లో కోపం వ్యతిరేకత పెరుగుతోందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా తెలియజేశారు. మరోవైపు గంగవరంలో దోపిడీకి గురైన కార్మికులకు న్యాయం జరగకపోతే హర్తాళ్‌కు దిగుతామని ఆయన హెచ్చరించారు.

### రుషికొండపై దేవుడు ఉండాలి.. నేరగాళ్లు కాదు

సిరిపురం జంక్షన్లో నాలుగు అంతస్తులకు అనుమతి తీసుకుని 24 అంతస్తులతో భవనాలు నిర్మిస్తున్నారు. ఎవరైనా కొనుగోలు చేస్తే నష్టపోతారు. ఆ భూములకు సంబంధించి ఇప్పటికే కోర్టుల్లో కేసులు ఉన్నాయి. జనసేన అధికారంలోకి రాగానే అక్రమ నిర్మాణాలను కూల్చేస్తాం. గాజువాక ప్రజల సాక్షిగా చెబుతున్నా పొరపాటున ఎవరైనా విశాఖ ఎంపీ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే నష్టపోతారు జాగ్రత్త. విశాఖ ప్రజలను దోచుకునేందుకా ఎంవీవీ సత్యనారాయణ ఎంపీ అయింది. రుషికొండలో వాల్టా చట్టానికి తూట్లు పొడిచారు. రుషి కొండపై దేవుడు ఉండాలి కానీ, నేరగాళ్లు కాదు. ప్రజలు మేల్కొన్నారు.. జగన్ గద్దె దిగక తప్పదు. జగన్‌ను దేవుడు అనుకుని మొక్కాం.. దయ్యమై జనాన్ని పట్టుకున్నారు. జగన్‌ను.. అదష్టం అందలం ఎక్కించింది.. బుద్ధి బురదలోకి లాక్కెళ్లింది. జగన్ను మరోసారి సీఎంగా భరించలేం. ఏ ప్రభుత్వం వచ్చినా పర్వాలేదు.. జగన్ ప్రభుత్వం మాత్రం రాకూడదు'' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

### పార్టీ నడపడానికి సినిమాలే నాకు ఇంధనం

పార్టీ నడపడానికి సినిమాలే తనకు ఇంధనమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో జగన్‌కు రోజూ చూపిస్తానని విమర్శించారు. జగన్ ఎన్ని వేషాలు వేసినా మీరు భరించాలిసింది ఆరు నెలలు మాత్రమేనని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏమైనా అంటే గయ్యాళ్ళు మాదిరి విరుచుకుపడుతున్నారని వైసీపీ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు తన వ్యక్తిగత జీవితం.. తల్లీ, భార్య, పిల్లలను టార్గెట్ చేసిన తాను ఖాతరు చేయనన్నారు. లక్షల కోట్లు విలువున్న ఏపీకి రావాలిసిన ఆస్తులు స్వప్రయోజనాల కోసం తెలంగాణకు వదిలేసిన వ్యక్తి జగన్ అని పవన్ కల్యాణ్ దుయ్యబట్టారు. అన్నీ అనుకూలిస్తే వైజాగ్ లో రెండో ఇల్లు కట్టుకుంటానన్నారు. పవన్ కళ్యాణ్ మీతో ఉంటే ఆ ధైర్యం వేరు అని తెలిపారు. పెదజాలరిపేట దగ్గర చేసిన ఎంపీ నిర్మాణాల విషయంలో టీడీఆర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. మరోవైపు మళ్లీ వాలంటీర్ల ప్రస్తావన తీసుకొచ్చారు. వాలంటీర్లుకు యజమాని ఎవరు అని ప్రశ్నించారు. డేటా ఎక్కడికి పోతోంది.. జీత భత్యాలు ఎక్కడ నుంచి ఇస్తున్నారంటే కిక్కురు మనడం లేదని అన్నారు. మూడేళ్ళలో వైజాగ్ ఐటీకి వైభవం తెస్తామని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఋషికొండలో వాల్టా యాక్ట్ ఉల్లంఘన యథేచ్ఛగా జరిగిందని పవన్ పేర్కొన్నారు. చట్టాల ఉల్లంఘనకు పాల్పడే ముఖ్యమంత్రి దిగిపోవాలని ఆయన అన్నారు. వైజాగ్ ఎంపీ సిరిపురం జంక్షన్లో అనుమతి లేకుండా కడుతున్న నిర్మాణాలను కూల్చి వేస్తామని హెచ్చరించారు. ఎంపీ ఎంవీవీకి చెందిన సిరిపురం ప్రాజెక్ట్‌లో పెట్టుబడి పెట్టిన లోన్లు.. మంజూరు చేసిన వారు నష్టపోతారని సూచించారు. గుండా ఎంపీ అయినందుకు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీ ఎంవీవీపై మళ్లీ రౌడీషీట్ తెరిపిస్తానని పవన్ తెలిపారు. గాజువాక నుంచి చెబుతున్నాను జగన్.. జనం మేల్కొన్నారు గద్దె దిగి వెళ్లిపో అని పవన్ కల్యాణ్ కామెంట్స్ చేశారు. జగన్ దేవుడు అనుకుంటే దెయ్యంగా మారి వేదిస్తున్నాడని ఆరోపించారు. జగన్‌ను అదృష్టం అందలం ఎక్కిస్తే.. బుద్ధి బురదలోకి జారిపోయిందని సెటైర్ వేశారు. మరోవైపు జనసేన పార్టీ నడపడానికి సినిమాలే తనకు ఇంధనం అని అన్నారు. ఆఖరి శ్వాస వరకు ప్రజల భవిష్యత్, నేల కోసం పోరాడతానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. జగన్‌ను మరోసారి భరించలేమని.. జగన్ ప్రభుత్వం తప్ప ఏ ప్రభుత్వం అయినా స్వాగతిద్దామన్నారు. ఓటు చీలిపోకూడదు అనేది తమ అభిప్రాయమని.. జగన్ మీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. జరుగుతున్న విధ్వంసం మీదే తమ ఆందోళన అని పవన్ కల్యాణ్ అన్నారు.

## విద్యలో ఏపీ టాప్

అమరావతి, ఆగస్టు 13 (మనం న్యూస్): విద్యాబోధన, సంస్కరణల్లో ఏపీ విధానాలు అత్యుత్తమంగా ఉన్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. కేంద్ర విద్యాశాఖ పర్మామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్(పీజీఐ) విడుదల చేసిన అతి ఉత్తమ్ కేటరిగిలో.. దేశంలోనే ఏపీ టాప్ ప్లేస్లో నిలిచింది. ఈ మేరకు ఏపీకి అభినందనలు సైతం తెలిపింది. విద్యకు పెట్టిన పెట్టుబడికి సమీప భవిష్యత్తులో అద్భుత ఫలితాలు రానున్నట్టు చెప్పుకొచ్చింది. అక్షరాస్యతలో అద్భుతంగా ఉంటే అభివృద్ధి సునాయసమని తెలిపింది. ఈ సందర్భంగా ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో ఏపీలో విద్య విషయంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చినట్టు తెలిపారు. విద్యకు సంబంధించి 10 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. పిల్లల విద్య విషయంలో తల్లిదండ్రులకు అన్ని విధాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అండగా ఉందన్నారు. విద్యా కానుక, అమ్మఒడి, నాడు-నేడు వంటి పథకాలతో విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

### విద్య కోసం 67వేల కోట్లు..

ఇక, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు కోసం ప్రభుత్వం ఏకంగా రూ.66,722 కోట్లు ఖర్చు చేస్తోంది. కేవలం జగనన్న అమ్మఒడి పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి ఏడాదికి ప్రభుత్వం రూ.15వేలు అందిస్తోంది. వినూత్నమైన, విశిష్టమైన జగనన్న అమ్మ ఒడి కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా పేదరికం విద్యకు అడ్డంకిగా మారకుండా హాజరు శాతం తగ్గకుండా ప్రభుత్వం చూస్తోంది.

### నాడు-నేడు..

మన బడి నాడు-నేడు కార్యక్రమం కింద 15,715 పాఠశాలలో అదనపు తరగతి గదులు, సురక్షిత తాగునీరు పెద్ద, చిన్నచిన్న మరమత్తుల పనులు, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుద్దీకరణ, పెయింటింగ్, ఫర్నీచర్, గ్రీన్ బోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్లు, వంట శాలలను అనే 10 మౌలిక సదుపాయాలు ఆధునీకరిస్తుంది సీఎం జగన్ ప్రభుత్వం.. ఈ కార్యక్రమం కింద మొదటి, రెండవ దశలలో మొత్తం 22,344 పాఠశాలలో పనులు చేపట్టారు. దీని కోసం రూ.11,669 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరిచేందుకు. యూనిఫామ్లు, బూట్లు, సాక్సు, పాఠ్యపుస్తకాలు, వర్క్బుక్లు, స్కూల్ బెల్ట్, మాస్క్ సెట్లతో కూడిన 'టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్'ను విద్యార్థి కిట్ల రూపంలోప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం కిద 47.4 లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూర్చేందుకు ఇప్పటి వరకు రూ. 2,368 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

### జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన..

పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీతో పాటు ఉన్నత కోర్సులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందించే జగనన్న విద్యా దీవెన పథకం ప్రభుత్వం అమలు చేస్తోంది. 2019 నుంచి ఈ పథకం కింద 9,249 కోట్ల రూపాయలను పంపిణి చేశారు.

### డిజిటల్ విద్య..

ఇక, 2023-24 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం ప్రభుత్వం రూ.29,690 కోట్ల రూపాయలు కేటాయించింది. ఉన్నత విద్య కోసం రూ.2,064 కోట్లు కేటాయించింది. కొత్త విద్యా సంవత్సరం (2023-24)లో 8వ తరగతిలోకి వచ్చే విద్యార్థుల కోసం కొత్తగా 6 లక్షల ట్యాబ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులందరికీ ట్యాబ్లు అందించింది. ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్లో 8వ తరగతి విద్యార్థులతోపాటు సుమారు 75 వేల మంది ఉపాధ్యాయులకు 5,18,740 ట్యాబ్లను ఉచితంగా అందించింది. 8, 9 తరగతుల విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశాలకు సంబంధించి సుమారు రూ.25 వేల ఖరీదు చేసే బైజూస్ కంటెంట్తో ట్యాబ్లను అందించింది. డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తోంది.



## ఏపీలో నిరంకుశ పాలన.. జోక్యం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. తాజాగా చిత్తూరు జిల్లాలో తనపై హత్యాయత్నం చేసి తిరిగి తనపైనే హత్యాయత్నం కేసు పెట్టడాన్ని లేఖలో సవివరంగా తెలిపారు. 2019 ఆగస్టు నుంచి మొన్నటి అంగళ్లు ఘటన వరకు తనపై జరిగిన దాడులు, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అనుసరించిన విధానాలను లేఖలో వివరించారు. ఏపిని అశాంతి నుంచి రక్షించడానికి తగు ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్రపతి, ప్రధానిని ఆయన కోరారు. 9 పేజీల లేఖతో పాటు ఆయా ఘటనలకు సంబంధించిన వివరాలతో 75 పేజీల డాక్యుమెంట్ను, వీడియోలను చంద్రబాబు పంపించారు.

## కేంద్రంతో కాకపోతే పుతిన్‌తో చెప్పుకో..

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుషికొండ వరకు వెళ్లిన పవన్‌ను పక్కనే గీతం సంస్థ చేసిన అక్రమాలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రభుత్వ భూమినే కబ్జా చేయడం అనే విమర్శ అవగహన రాహిత్యానికి నిదర్శనమ్నారు. యజమాని కోసం పవన్ కోతిలా గంతులు వేస్తున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు, వాళ్లకు సహకరిస్తున్న మీడియా.. అందరూ స్టువర్టుపురం దొంగలని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. అటువంటి వాళ్ళు వాలెంటీర్లను దండు పాళ్యమని అవమానించడానికి నోరెలా వస్తోందని మండిపడ్డారు. పూర్తి అనుమతులతో రుషికొండ అభివృద్ధి జరుగుతుంటే.. వచ్చిన నష్టం, అభ్యంతరం ఎందుకో పవన్ కళ్యాణ్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాలనే ఆలోచన తప్ప పవన్ కళ్యాణ్‌కు ఒక విధానం లేదని దుయ్యబట్టారు. చిరంజీవి జూబ్లీహిల్స్‌లో కట్టిన ఇల్లు కొండ మీద కాదా? ఇందుకు పవన్ సమాధానం చెప్పాలన్నారు. భూమి లభ్యత తక్కువగా ఉన్న చోట కొండల మీద కాకపోతే నిర్మాణాలు ఎక్కడ చేయాలి? అని నిలదీశఆరు. కట్టుకథలు అల్లి ప్రజలను తప్పుదారి పట్టించడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. గట్టిగా ప్రశ్నిస్తే కేంద్రంతో చెప్పి ఆటాడిస్తానని పవన్ బెదిరిస్తున్నాడని.. కేంద్రంతో కాకపోతే పుతిన్తో చెప్పుకో అని మంత్రి అమర్నాథ్ సవాల్ విసిరారు. డాడీ, దత్తపుత్రుడు విడతల వారీగా విశాఖకు వచ్చి అసత్యాలు ప్రచారం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 15కు పవన్ మంగళగిరి వెళితే.. చంద్రబాబు విశాఖ వస్తున్నారన్నారు. ఇద్దరు వేర్వేరుగా తిరగడం ఎందుకు.. కలిసి మెలిసి పర్యటించడం మంచిదని హితవు పలికారు. మోడీ అంటే భయం ఉండొచ్చు కానీ, డాడీని చూసి ఎందుకు భయపడుతున్నారో పవన్ చెప్పాలన్నారు. బానిసత్వంలో బ్రతుకుతూ.. వాలేంటీర్లు వ్యవస్థపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## పవన్ కంటే కేఏ పాల్ 100 శాతం బెటర్

(మొదటిపేజీ తరువాయి)

నన్ను ప్రశ్నించేది అని నిలదీశారు. ఎగ్జిక్యూటివ్ కేపిటల్ను స్వాగతించి, అప్పుడు పవన్ వైజాగ్ గురించి మాట్లాడాలని అన్నారు. మాస్టర్ ప్లాన్స్, అనుమతులు, వ్యవస్థ మీద కనీస అవగాహన లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అని.. అటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తా నని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. నువ్వు మగాడివైతే 175 సీట్ల లో పోటీ చేయాలని ఎంపీ ఎంవీవీ డిమాండ్ చేశారు. టీడీపీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నావని పవన్ని ప్రశ్నించారు. కాపు కులం ఆత్మాభిమానం తాకట్టు పెట్టి, చంద్రబాబు బూట్లు నాకుతూ సిగ్గులేని బ్రతుకు బతుకుతున్నావని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను టాక్సులు కట్టి వ్యాపారం చేసేవాడినని.. నీ ఆవేశం, హీరోయిజం స్పీచ్లో కాదు పోటీ చేసి చూపించాలని ఛాలెంజ్ చేశారు. నీది అసలు ఒక మనిషి జన్మేనా అని ప్రశ్నించారు. కాజా దగ్గర 50 కోట్లు విలువైన భూమిని తక్కువకు కొంటే అది నీతి.. మేము కష్ట పడి వ్యాపారాలు చేస్తే అది అవినీతా అని అడిగారు. పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబును ప్రకటించమని చెప్ప మని డిమాండ్ చేశారు. అప్పుడు తామంతా కలిసి మద్దతు ఇస్తా మన్నారు. 2024లో గెలిస్తే ఎన్నిరోజులు ఎవరు పరిపాలిస్తారో విష యం తేల్చాలని కోరారు. నీ కంటే కేఏ పాల్ 100 శాతం బెటరని ఎంపీ ఎంవీవీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నీకు సినిమాలు లేకపో తే అడుక్కుతినడానికి కూడా పనికి రావన్నారు. వ్యక్తిగత జీవితం కోసం మాట్లాడలంటే.. నీకంటే చెత్త వ్యక్తి మరొకరు ఉండరని విమర్శించారు. బ్రో సినిమా డిస్ట్రిబ్యూటర్లు నష్టపోతే.. ఒక్క రూపా యి అయినా తిరిగిచ్చావా? అని నిలదీశారు. పవన్ కళ్యాణ్ ఒక స్టేట్ రౌడీ అని, వీధి రౌడీకి ఉండాల్సిన లక్షణాలన్నీ ఉన్నాయని అన్నారు. పవన్ కళ్యాణ్ అనేది వ్యక్తి కాదని, అన్ని విధాలుగా పతనమైన శరీరమని సెటైర్లు వేశారు. కుక్కో, నక్కో మొరిగినట్టు మొరుగుతున్నందుకే తాము స్పందిస్తున్నామని చెప్పారు.

## బాబును సీఎం చేసేందుకే పవన్ తాపత్రయం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని.. అంతేకాకుండా వాలంటీర్లపై పవన్ రోజుకో మాట మాట్లాడుతున్నారని మంత్రి అంబటి విమర్శించారు. పవన్ వాలంటీర్లను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారని.. చంద్రబాబును సీఎం చేసేందుకే పవన్ తాపత్రయమని అంబటి పేర్కొన్నారు. పవన్ ఎన్ని సీట్లలో పోటీ చేస్తారో చెప్పే దమ్ముందా అని మంత్రి సవాల్ విసిరారు. అంతేకాకుండా.. జనసేన కార్యకర్తలను పవన్ ముంచేస్తారని రాంబాబు జోస్యం చెప్పారు. విశాఖపై పవన్ పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణాలు జరుగుతున్నాయని రాంబాబు స్పష్టం చేశారు. రుషికొండను సందర్శించే పేరుతో పవన్ కళ్యాణ్ హడావుడి చేశారని మంత్రి అంబటి పేర్కొన్నారు. కొండలను తొలగించి ఇళ్లు కట్టుకోవడం లేదా అని మంత్రి ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌లో అడుగడుగునా అసహనం కనిపిస్తోందని.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి స్పష్టం చేశారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తుంటే చర్యలు తప్పవని.. పవన్ ద్రోహం చేశారని రేణు దేశాయ్ స్వయంగా చెప్పారని అంబటి తెలిపారు. భర్త ఎలాంటి వాడైనా భార్య సపోర్ట్ చేయడం సాధారణమని మంత్రి అంబటి పేర్కొన్నారు.

## ఘనంగా సురేష్ బాబు రెడ్డి జన్మదిన వేడుకలు

● జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ మంత్రి



ఐరాల, ఆగస్టు 13, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎల్.సురేష్ బాబు రెడ్డి అలియాస్ బాబు రెడ్డి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రివర్యులు నివాసముకు వెళ్లి ఆశీర్వాదం తీసుకుని, మంత్రివర్యులు సురేష్ బాబు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు పలువురు స్టేట్ నాయకులు, జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు స్థానిక నాయకులు సురేష్ బాబు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ రెడ్డి నరోత్తమ రెడ్డి గణేష్ ప్రసాద్ రెడ్డి పూతలపట్టు శాంతి శేఖర్ రెడ్డి నియోజవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మెకానిక్‌కు తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 13, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మెకానిక్ తీవ్రంగా గాయపడిన సంఘ టన ఆదివారం బి. కొత్తకోట మండలంలో చోటుచేసు కుంది. ఘటనకు సంబంధించి బాధితుడి కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బి. కొత్తకోట మండలం కొత్తపల్లి కు చెందిన రామయ్య కుమారుడు నరేంద్ర (26) మదనపల్లిలో ట్రాక్టర్ మెకానిక్ గా పని చేస్తాడు. ఈ క్రమంలో ఓ ట్రాక్టర్ యజమాని తన ట్రాక్టర్ రిపేరుకు రావడంతో మదనపల్లికి వచ్చాడు. మెకానిక్ నరేంద్రకు ఫోన్ చేసి ట్రాక్టర్ రిపేరు చేసేందుకు రావాల్సిందిగా కోరాడు. దీంతో నరేంద్ర వెంటనే బైక్‌లో మదనపల్లికు వెళుతుండగా గట్టు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయప డ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న బాధితున్ని గమనించిన స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు నరేంద్రకు ప్రథమ చికిత్స అందించి అనంతరం అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు

## గ్రామ మహోత్సవంలో అశ్వ వాహనంపై ఎల్లమ్మ



చంద్రగిరి, ఆగస్టు 13, మనం న్యూస్ : సత్య ప్రమా ణాలు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆదివారం సాయం త్రం 7 గంట లకు అశ్వ వాహనంపై ఎల్లమ్మ ఊరేగా రు. చంద్రగిరిలోని పాతపేట చెందిన బి. యుగంధర్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ మూల స్థాన ఎల్లమ్మ గ్రామోత్సవంకు ఉభయ దాతలుగా వ్యవ హరించారు. పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశే ఖర్ రెడ్డి ఉభయ దాతలకు దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవ విగ్రహ మూర్తులను పడి కావలికి తీసుకొని వచ్చి,అమ్మవారిని అశ్వ వాహనం పై అధిష్టించి, వివిధ పరిమళ పుష్పాలు, బంగారు ఆభరణాలతో సింగారించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి, అమ్మవారు డప్పు, బ్యాండు, మంగళ వాయిద్యాలు నడుమ అశ్వ వాహనంపై శ్రీ మూల స్థాన ఎల్లమ్మ అంగరంగ వైభవంగా పట్టణ పురవీధుల్లో పూరేగుతూ భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి,పాలకమండలి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## వైభవంగా తిరుణాల



సోమల, ఆగస్టు 13, మనం న్యూస్: సోమల మండలం చిన్న సోమల వద్ద కణం లో వెలసిన బోయకొండ గంగమ్మ గుడిలో ఘనంగా తిరు ణాల నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఉత్సవ మూర్తిని పోతుల రాజు సమేతంగా చిన్న సోమల, ముండ్లి వారి పల్లెలో శనివారం రాత్రి ఊరేగిం పు చేశా రు. ఆదివారం ఉదయం అమ్మవారి ని ఆలయానికి చేర్చారు. మూల విరా ట్టుకు అభిషే క పూజల అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. రాత్రి జాతర నిర్వహించడానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ఇంటింటా టెంకాయలు కొట్టి కర్పూర హాజరు సమర్పించారు.

# వైసీపీకి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సవాల్

కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం మండలం సంబందించి కొత్తయిండ్లులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు ఓడిపోతే కుప్పం వదిలి వెళ్ళిపో తాం.. వైసిపి ఓడిపోతే కుప్పం వదిలి వెళ్ళిపోతారా..? అంటుసవాల్ విసిరారు చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపోరని 20 సంవత్సరాలు చంద్ర బాబు మోచేతి నీళ్ల తాగిన నాయకులు వైసిపికి వెళ్లి మాట్లాడితే వెంటపడి తన్నే రోజులు దగ్గరలోనే ఉందిచంద్రబాబు గురించి మాట్లాడే టప్పుడు వైసీపీ వాళ్ల మనసు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడ ఒడిసవాల్ ను స్వీకరించే దమ్ముంటే ఎన్టీఆర్ విగ్రహం వద్ద అగ్రిమెంట్ రాసుకుందాం నేనే సంతకం పెడతా.. వైసిపి ఎక్స్ పైరీ డేట్ వచ్చేసిందిఆంధ్ర రాష్ట్రం రావణకాష్టంగా మారిందిఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలిలక్ష మెజార్టీతో చంద్రబాబును గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలి కార్యకర్తలకు టిడిపి అన్ని విధాలుగా అండగా ఉంటుందిపార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు, పదవులు వెతుక్కుని వస్తాయి టిడిపిలో కరుడు గట్టిన కార్యకర్తలు ఉన్నారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు ఇంటి గుట్టు రచ్చ చేయొద్దు.. ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడు కుందాం పార్టీ పరువు తీస్తే మన పరువు తీసుకున్నట్లే.. ఎదుటి వాళ్ళకి లోకువ



కావద్దు కుప్పం నియోజకవర్గంలో యువ సైకిల్ యాత్ర మహిళా శక్తి కార్యక్రమాలను అనూహ్య స్పందననారా లోకేష్ చెబుతున్నట్లే కుప్పం నియోజవర్గంకు ఒక ఎర్ర బుక్క పెట్టుకున్నామని టిడిపి కార్యకర్త లను ఇబ్బందులు పాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకు ంటాంరాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కుప్పం నియోజకవర్గ కార్యకర్తల



సంక్షేమ కమిటీ కన్వీనర్‌గా త్రిలోక్ నియామకంత్రిలోక్ ను ఘనంగా సత్కరించిన టిడిపి శ్రేణులు సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు కుప్పం మండలం కొత్త ఇండ్లు గ్రామంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.

## భగవద్గీతపై గ్రామాల్లో ప్రచారాలు



బంగారుపాలెం, ఆగస్టు 13, మనం న్యూస్: అద్దోడు మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోనిశాంతి నగరంలో భగవద్గీత పై ప్రచార కార్యక్రమాన్ని భగవద్గీత భక్తులు గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాజీవుడికి నిజమైన స్వాతంత్ర్యం మోక్షమే :-తను చెప్పినట్టు నడుచుకుంటే అస్వతంత్ర జీవనం నుండి ముక్తిని ప్రసాదిస్తానని భగవద్గీతలో దేవుడి వాగ్దానం ఉంది : బంగారుపాళ్యం మండల కేంద్రంలోని శాంతి నాగర్ ఏరియా యందు త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ప్రచారం చేయడం జరిగింది. మోక్ష సన్న్యాస యోగము:-

శ్లోక :- 66: సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ

నఅహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (గీతా సారాంశము)

భావము : సర్వధర్మములను సంపూర్ణముగ వీడి నన్ను మాత్రమే నీవు శరణు కోరుము. నిన్ను పాపనియచంబులో నుండి ముక్తుని చేతును. దుఃఖింపకుము. (ఇక్కడ అర్జునుడి ద్వారా జీవరాశులకు అన్నింటికీ మోక్షం పొందడమే నిజమైన స్వాతంత్ర్యం అని దేవుడి ఉద్దేశం ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి బంగారు పాళ్యం2 కమిటీ అధ్యక్షులు ధనుంజయ, మునిరత్నం, ఈశ్వర్, ధర్మేష్, ఆనంద, నారాయణ, ఈశ్వర్ , కిరణ్, సాయి , పోషక్, మీనాక్షి , కుమారి, రోహిత, విమలమ్మ, నాగమ్మ, ఆర్. సరళదేవి, శాంతమ్మ, చిట్టెమ్మ, లోకనాథ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వాసు నాయుడు మీ ఇంటి పేరు ఉన్నం కాదు సున్నం

● గాలి మురళీనాయుడు

శ్రీకాళహస్తి, ఆగస్టు 13, మనం న్యూస్: పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి మురళి నాయుడు మీడియాతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసు నాయుడు మీ ఇంటి పేరు ఉన్నం కాదు సున్నం అని ఎద్దేవా చేశారు. తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు సర్పంచ్ పదవికి ఉప ఎన్నిక కోసం తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు దాఖలు చేసిన నామినేషన్లను ఏ కారణం లేకుండా తిరస్కరించడం బాధాకరమన్నారు. తమ పార్టీ సానుభూతిపరులు ఆర్డీవో కోర్టుకు అపీల్ కు వెళ్లడానికి నామినేషన్ తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి రాఘవేంద్రరావు ధృవీకరణ పత్రం ఇవ్వలేదన్నారు. వైసీపీ మండల కన్వీనరు ఉన్నం.వాసుదేవనాయుడు ఎన్నికల అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇలా చేశారని గాలి మురళీనాయుడు ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచే ధైర్యం లేక వాసుదేవ నాయుడు ఇలా అడ్డదారులు తొక్కారన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచే సత్తా వాసుదేవ నాయుడు కు లేదన్నారు. బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఆశీస్సులతో గురవయ్య నాయుడు అండతో ప్రజల చేత ఏన్నుకోబడి యం.పి.పి రోశమ్మ,మాజీ వైస్ ఎంపిపి చంద్రారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ భాస్కర్ నాయుడు, నేను వచ్చిన వాళ్ళం మరి నీవు బియ్యపు మధుసూదనరెడ్డి కాళ్లు పట్టుకుని స్థానిక ఎన్నికల్లో వాసుదేవ నాయుడు సతీమణి ఉన్నం. నిర్మలమ్మను ఎంపీపీ చేసుకున్నారన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే అటువైపు వెళ్లడం వాసుదేవ నాయుడుకు అలవాటు అన్నారు. తాటిపర్తి చెంచురెడ్డి, సత్రవాడ మునిరామయ్య, ఎస్సీవీనాయుడు ఇలా నేతలు మార్చి ప్రస్తుతం ఆయన బియ్యపు మధుసూదనరెడ్డి వద్ద ఉన్నారన్నారు.తమ కుటుంబం ఆది నుంచి ఎన్ని కష్టాలు ఎదురైనా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని ఉన్నామని



గాలి మురళీనాయుడు చెప్పారు.తరచూ పార్టీలు మార్చే వాసుదేవ నాయుడు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తాము ఎలాంటి పనులు చేయకుండా రూ.34 లక్షలు బిల్లులు చేసుకున్నామని వాసుదేవనాయుడు ఆరోపించడం బాధాకరమన్నారు.తాము ఇలా చేసి ఉంటే ఆధారాలతో నిరూపించాలని గాలి. మురళీనాయుడు సవాల్ విసిరారు.ఇతరులు దయా దాక్షిణ్యాలపై ఆధారపడి రాజకీయం చేసే వాసుదేవనాయుడు తమపై ఆరోపణలు చేయడం ఏమిటని గాలి మురళీనాయుడు ఎద్దేవా చేశారు. రాబోయే కాలంలో మండల ప్రజలే వాసుదేవనాయుడుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు మాజీ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, మంగారెడ్డి, బొల్లినేని జగన్నాథం నాయుడు, కాసరం రమేష్, వజ్రం కిషోర్, వేంక టేశ్వర చౌదరి, జాహిర్ బాషా, మునిరాజా యాదవ్, నెమళ్లూరు బుజ్జి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్ట్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్

తిరుమల,ఆగస్ట్ 13, మనం న్యూస్: తిరుమల శ్రీవారిని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు రంగనా యకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. తరువాత చైర్మన్ ఆయనకు తీర్థప్రసాదాలు, శ్రీవారి ఫోటో, నమామి గోవిందం కిట్, అగర్బత్తీలు, డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారు చేసిన స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఏపీ హైకోర్టు సీజే ఇద్దరూ కలిసి శ్రీ బేడీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో పూజలు చేశారు.తిరుచానూరు : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ తిరుచా నూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. వీరికి టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఎపి హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు



అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికా రు.అమ్మవారి దర్శనం తరువాత టీటీడీ ఈఓ, ఆలయ అధికారులు ఆశీర్వాద మండపంలో వీరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కరోనాలో మృతి చెందిన వాలంటీర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రామకుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : రామకుప్పం మేజర్ పంచాయితీలో పనిచేసిన అనూషా మృతికి ప్రభుత్వం చే విడుదలైన 50 వెలు చెక్కుని ఆదివారం జిల్లా ఎమ్మెల్సీ భరత్ భాధిత కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె. ఆర్. జె భరత్ మాట్లాడతూ సి. ఎం వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థకి అండగా ఉంటూ కరోనా సమయంలో రామకుప్పంలో వాలంటీర్‌గా పని చేసిన అనూషా మృతి చెందడంతో ఆకుటుంభానికి ప్రభుత్వంచే విడుదల చేయించిన 50 వేలు చెక్కుని అందించామన్నారు ఈ కార్యక్రమంలో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం కో కన్వీనర్ చంద్రారెడ్డి మాజీ ఏ. ఎం. సి చైర్మెన్ లలితామురుగేష్ సర్పంచ్ మురళి బోరు చంగారెడ్డి యస్వంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్య వ్యవసాయం ఉపాధి సాగునీరుపై ప్రసంగం


బంగారుపాళ్యం, ఆగస్టు 13, మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఏటీఎం సెంటర్ నందు బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు గ్రామానికి చెందిన ఎం వి విజయ భాస్కర్ లెక్చరర్ అధ్యాపకులు ద్రావిడ యూనివర్సిటీ కుప్పం వారిచే ఆగస్టు 15 న మంగళవారం విద్య, వ్యవసాయం,ఉపాధి, సాగునీరుపై డాక్టర్ అంబేద్కర్ ఆశ సాధన తో భాగంగా ప్రజలకు సమస్యలపై ప్రసంగిస్తారు ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నేటి సమాజంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు విద్యార్థులకు ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని రైతులకు హంద్రీ నీవానది ద్వారా సాగునీరు అందించాలని జిల్లాలో ఏనుగుల ద్వారా పంటలు నష్టపోతున్న రైతులను ప్రజా నాయకులు ఆదుకుని పంటలు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జలయజ్ఞం ద్వారా రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలని పై సమస్యలపై ఆగస్టు 15 వ తేదీ మంగళవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఏటీఎం సెంటర్ నందు తన ప్రసంగాన్ని వినిపిస్తారని ఈ ప్రసంగానికి మండలంలో గల నిరుద్యోగ యువత ప్రజా నాయకులు మండల ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎక్స్ లెక్చర్ విజయభాస్కర్ కోరారు

## ఘనంగా సన్మానసభ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ విభాగ కన్వీనర్ గా నియమితులైన డిఎస్ త్రిలోక్ ని కుప్పం రూరల్ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కొత్త ఇండ్లుగ్రామంలో భారీ సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## కొండపై ప్రమాద శాత్తు లోయలో పడ్డ కారు



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం సమీపంలోని కొండపై ప్రమాదవశాత్తు లోయాలోపడ్డ కారుకర్ణాటక రాష్ట్రం నుండి 5 మంది భక్తులు ఆదివారం ఉదయం మళ్ళప్ప కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శానానికి వచ్చారు. ఇదే సమయంలో ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న కారు లోయ లోపడింది. అయితే ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. లోయా లోపడి ఒక పల్టీ కొట్టినా గాయాలు కాకపోవడంతో ఆ శివయ్యే మమ్మల్ని కాపాడాడంటూ భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో రాయలసీమ స్త్రీ శిశు

## సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి



కాణిపాకం, ఆగస్టు 13, మనం న్యూస్:శ్రీ స్వామివారి దర్శిం చుకున్న రాయలసీమ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, ఉన్నారు.

# సంకీర్తనలతో మార్మోగిన నెల్లూరు

- అన్నమాచార్య జయంత్యుత్సవ కమిటీ, శ్రీసిటీ శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం
- సంగీత, నృత్య ప్రియులకు విందు

శ్రీసిటీ, ఆగస్టు 13, మనం న్యూస్: శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 614వ జయంతిని పురస్కరించుకుని నెల్లూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం నెల్లూరు అన్నమాచార్య జయంత్యుత్సవ కమిటీ, శ్రీవాణి (శ్రీసిటీ సాహిత్య ఆధ్యాత్మిక వేదిక) ఆధ్వర్యంలో సంగీత, నృత్య కచేరీ నిర్వహించారు. రెండున్నర గంటలపాటు సాగిన ఈ కార్యక్రమంలో టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన ప్రముఖ గాయకులు సరస్వతీ ప్రసాద్, నెల్లూరు గురుకృపా కళాక్షేత్రానికి చెందిన నృత్య కళాకారిణుల బృందం తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్గా వ్యవహరించిన తుంగా శివ ప్రభాతారెడ్డి సభకు స్వాగతం పలుకుతూ, విలక్షణమైన శైలిలో చర్చ, పాట, నృత్యం మేళవించి అన్నమయ్య సంకీర్తనావళి' పేరుతో ఈ చక్కటి నృత్యరూపక కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. శ్రీవాణి ఫోరం ద్వారా ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తాళ్లపాక అన్నమాచార్య విలక్షణమైన



రచనా శైలి గురించి తన ప్రసంగంలో వివరించిన భూమన్, అన్నమయ్య 32 వేల కంటే ఎక్కువ సంకీర్తనలను వేంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ రాశాడని తెలిపారు. ఆ సమయంలో సమాజంలో ప్రబలంగా ఉన్న వివక్ష, ఇతర సామాజిక రుగ్మతలను వ్యతిరేకిస్తూ, సమానత్వాన్ని బోధించడం ద్వారా అన్నమయ్య సమ సమాజ మార్గ దర్శకులుగా నిలిచాడని భూమన్ పేర్కొన్నారు. భూమన్ విశ్లేషించిన, వ్యాఖ్యానించిన కొన్ని నిర్దిష్ట అన్నమాచార్య సంకీర్తనలను వాయిద్య కళాకారులు పి.పాం డు రంగారావు (తబలా), శంకర్ (వయోలిన్), సురేష్ (శృతి) సహకా



రంతో గాయకులు సరస్వతి ప్రసాద్ వీనుల విందుగా ఆలపించగా, పోటీపడుతూ నృత్య కళాకారిణుల బృందం మనోహరమైన నృత్యాన్ని ప్రదర్శించారు. బ్రహ్మం ఒక్కటే, చక్కని తల్లికి, అదిగో అల్లదిగో, చిన్ని శిశువుతో సహా తొమ్మిది ప్రసిద్ధ సంకీర్తనలను ఎన్నిక చేసుకొని ప్రదర్శించారు. శ్రీసిటీ ఎండీ తండ్రి సన్నారెడ్డి రాజగోపాల రెడ్డి, భూమన్ తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిర్వాహకులు సంగీత నృత్య కార్యక్రమంలో పాల్గొన్న వారిని సత్కరించడంతో పాటు అందరికీ అన్న ప్రసాదాలు అందజేశారు.

## రూ.50,000 డబ్బు 108 గ్రాముల బంగారం దొంగలు అరెస్ట్



పీలేరు, ఆగస్టు 13, మనం న్యూస్ : 108 గ్రాములు బంగారం 50వేల డబ్బులు దొంగలించిన ముగ్గురు దొంగలను పట్టుకొని బంగారు డబ్బులను రికవరీ చేసిన సంఘటన పీలేరులో జరిగిందిపీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి ఎస్ఐ నరసింహుడు కథనం మేరకు పీలేరు అయ్యప్ప రెడ్డి కాలనీలో కాపురం ఉంటున్న ఉపాధ్యాయురాలు వసంతకుమారి ఇంటికి సత్య సాయి జిల్లా ధర్మవరంకు చెందిన శిరీష అనే అమ్మాయి టీసీ కోసం వచ్చింది. ఉపాధ్యాయురాలు తర్వాత రమ్మని చెప్పి పంపింది ఉపాధ్యాయురాలు భర్తకు పక్షవాతం నోటిమాట రాదు చికిత్స తీసుకుంటూ ఇంటి వద్ద ఉన్నాడు అది గమనించిన నిందితురాలు ఉపాధ్యాయురాలు అతని కుమారుడు లేని సమయంలో ఇంట్లోకి వచ్చి మేడం ఇల్లు శుభ్రం చేయాలని చెప్పిందని చెప్పి శుక్రవారం శిరీష అరుణమ్మ హనుమంత రెడ్డి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకొని కబోర్డ్ లో ఉన్న బ్యాగులో 108 గ్రాముల బంగారం 50 వేల రూపాయలు డబ్బులు దొంగలించుకుని వెళ్లారు. ఉపాధ్యాయురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖచ్చితమైన సమాచారంతో ఆదివారం పీలేరు రైల్వేస్టేషన్లో శిరీష అరుణమ్మ హనుమంత రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి దొంగలించబడిన సొమ్మును రికవరీ చేయడం జరిగిందని సిఐ మోహన్ రెడ్డి తెలిపారు.

## టీటీడీ ముఖ్యమైన నిర్ణయాలు



తిరుమల, ఆగస్ట్ 13, మనం న్యూస్: చిన్నారులపై క్రూరమృగాల దాడులు జరుగుతున్న నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంది. అలిపిరి నుండి గాలిగోపురం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, 38వ మలుపు ప్రాంతాలు కలిపి మొత్తం ఐదు ప్రాంతాల్లో శనివారం రాత్రి చిరుతల సంచారం కనిపించింది. ఈ నేపథ్యంలో 15 ఏళ్లలోపు పిల్లలు గల తల్లిదండ్రులను ఉదయం 5 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అలిపిరి, శ్రీవారి మెట్టు కాలినడక మార్గాల్లో అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. ఆదివారం నుండే ఈ నిర్ణయం అమలవుతోంది. అదేవిధంగా రెండు ఘాట్ రోడ్లలో సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలను నిలుపుదల చేసింది. కాలినడక మార్గాలు, ఘాట్లలో యాత్రికుల భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సోమవారం తిరుపతిలోని పద్మావతి విశ్రాంతి గృహంలో టీటీడీ ఈవో, జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. క్రూరమృగాల సమస్య పరిష్కారమయ్యే వరకు టీటీడీ తీసుకున్న నిర్ణయాలకు భక్తులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తోంది....

## వాల్మీకి సభను జయప్రదం చేయండి

- మాజీ జడ్పీటిసి సభ్యులు బేటప్ప నాయుడు



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : గుడిపల్లి మండల సంబంధించి వాల్మీకి సమావేశం సోమవారం 14 వ తేదీ శ్రీ ప్రసన్న రాళ్ల గంగమ్మ దేవాలయం నందు ఉదయం 10 గంటలకు రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ కన్వీనర్ పూల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు కావున నాలుగు మండలాల వాల్మీకి సోదరులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయవల సినదిగా కుప్పం ,శాంతిపురం ,రామకుప్పం ,మరియు గుడుపల్లి మండలం నుంచి వాల్మీకి కుటుంబసభ్యులు అందరు పెద్ద ఎత్తున విచ్చేసి మన యొక్క ఐక్యతను బలాన్ని నిరూపించుకోవాల్సిందిగా మాజీ జడ్పీటీసీ బేటప్ప నాయుడు కోరుతున్నారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి దంపతులు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వర్ణలత దంపతులు



చంద్రగిరి, ఆగస్టు 13, మనం న్యూస్ : మండల పరిధిలో శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారి మెట్టు వద్ద ఉన్న శ్రీ భక్తఆంజనేయ స్వామి వారికి రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్వర్ణలత దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి పట్టు పీతాంబరాలను, పూజా ద్రవ్యాలను సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నా రు. ఆలయ అర్చకులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి దంపతులను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ప్రదక్షిణ నిర్వహిం చి, స్వామి వారి సన్నిధిలో కొంత సమయం సేద తీరి బయలుదేరి వెళ్లారు.

## షైన్ సంస్థ సేవలు స్ఫూర్తిదాయకం

- కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 13, మనం న్యూస్: షైన్ సంస్థ సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని భాకరాపేట శ్రీ సాయిరాం హై స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం కరెస్పాండెంట్ జనార్దన్ రెడ్డి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలోనే జీవిత పరమార్థం దాగి ఉందన్నారు. ఈ పోటీ ప్రపం చంలో పలు విద్యా సంస్థలకు గట్టి పోటీనిచ్చేలా గత పది సంవత్స రాలుగా, చిన్నగొట్టిగల్లు మండలంలోనే మొదటి ర్యాంక్ లను సొంతం చేసుకొంటూ ,100% విద్యార్థులను టాపర్లుగా నిలిపిన ఘనత శ్రీ సాయి రాం హైస్కూల్ విద్యా సంస్థదేనన్నారు. సమాజ సేవకు ఎంతోమంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చిదిద్దిన పాఠశాల యాజమాన్య కృషిని ఆయన అభినందించారు. విద్య ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆయుధమన్నారు. ఉన్నత ఆశయాలతో చదివే ప్రతి విద్యార్థి సమాజ సేవలో పునరంకితమవుతారని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పలువురు దేశ నాయకులైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపీజే అబ్దుల్ కలామ్ ఆయా రంగాలలో ఉన్నతంగా రాణించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. తమ సేవలను గుర్తించి షైన్ సంస్థ సేవా రత్న అవార్డును అందించడం తనకెంతో గర్వకార ణంగా ఉందన్నారు. సమాజ సేవలో షైన్ సంస్థ పునరంకితమవడం పలువురికి



స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత జనార్దన్ రెడ్డికి వెల్లువెత్తిన అభినందనలు: విద్యారంగంలో కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డి ఎంతోమంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చిదిద్ది పలు సమాజ సేవా కార్యక్రమాలలో ఆదర్శంగా నిలిచిన కరస్పాండెంట్ జనార్దన్ రెడ్డిని షైన్ సంస్థ అధినేత దైవకటాక్షం సేవా రత్న అవార్డును అందించడంతో ఆ సంస్థచైర్మన్ శైలేష్ ప్రతినిధులు ఆదినారాయణ, హరి, సుభాషిని గౌసియా అరుణ కవిత షాహోర్ మినిషా, మస్తాన్, మమతా, పుష్పలత, అమల పలువురు ఆయనను తమ అభినందనలతో ముంచెత్తారు.

## ఐక్యరాజ్యసమితి సదస్సుకు ఎంపికైన విద్యార్థి యోగేశ్వర్



చంద్రగిరి ,ఆగస్టు 13, మనం న్యూస్ : ఐక్యరాజ్యసమితి సదస్సుకు చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2022- 23 విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన యోగేశ్వర్ ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి ,భాస్కర్ బాబు చెప్పారు. విద్యార్థి యోగేశ్వర్ 2022-23 విద్యాసంవత్సరం పదవ తరగతిలో 586 మార్కులు సాధించి జిల్లా 2 వ స్థానంలో నిలి చాడు . రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలలలో టాపర్స్ గా నిలిచిన జగనన్న ఆణిముత్యాలకు గత నెలలో ఆన్ లైన్ లో పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వ హించారు. ఈ పరీక్షలో యోగేశ్వర్ 100 మార్కు లకు గాను 99 మార్కులు సాధించి ఆన్‌లైన్ ఇంటర్వ్యూకు ఎంపికైనట్లు తెలిపారు. అతనితో పాటు తిరుపతి జిల్లాలో కేజీబీవీల నుంచి ఇద్దరు ఇంటర్వ్యూలో పాల్గొనగా,యొగేశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐరాస సదస్సుకు ఎంపికయ్యాడని వివరించారు .ఈ మేరకు ప్రభుత్వం నుంచి శుక్రవారం గర్ల్ చైల్ డెవలప్మెంట్ అధికారిణి పుష్పకి సమాచారం అందిందన్నా రు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన విద్యా ప్రమాణాలపై ఐరాస సదస్సులో యోగేశ్వర్ మాట్లాడనున్నట్లు తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి సురేష్ తెలిపారు.త్వరలో విద్యార్థిని యూఎస్ఏ వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం చేపడుతుందని చెప్పారు. కాగా, సీఎం జగన్ సంకల్పం నెరవేరుతోం దనడానికి ఈ పేదరికం విద్యార్థిఇప్పుడు ఐరాస సదస్సుకు వెళ్లడమే నిదర్శనం అని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ పేర్కొన్నారు.విద్యార్థి యోగేశ్వర్ ను తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఆనంద రెడ్డి, చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారులు , చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలకు పోలీసులు చేరువయ్యేందుకే వార్డు నిద్ర

- మదనపల్లి టూ టౌన్ సీఐ మురళీకృష్ణ

మదనపల్లి క్రైమ్, ఆగష్టు 13, మనం న్యూస్: పోలీసులు ప్రజలకు దగ్గర ఎందుకు వార్డు నిద్ర చేపట్టినట్లు మదనపల్లి టూ టౌన్ సిఐ మురళీకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఇందిరా నగర్ లో ఎస్పీ, డిఎస్పీ కేశప్పల ఆదేశాలతో శనివారం రాత్రి వార్డు నిద్ర నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సిఐ వార్డు ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ క్రైమ్ వలన జరిగే అనర్థాలు వివరిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్, ఆకతాయిలా ఆగడాలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే తమకు తెలియపరచాలని కోరారు. అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. ఎవరికైనా కొత్తవారికి ఇంటిని అద్దెకి ఇచ్చేముందు వారి యొక్క చిరునామా వ్యక్తిగత వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు బిడ్డలపై నిఘా ఉంచాలని వీలైనంతవరకు ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని వివరించారు. ద్విచక్ర వాహనాలను పార్క్ చేసే ముందు తప్పనిసరిగా లాక్ చేసి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన కొన్ని సమస్యలను సిఐ దృష్టికి తీసుకువచ్చారు. సిఐ సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ శోభారాణి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం మా బాధ్యత

- రక్త పరీక్షలు మెరుగైన ఆరోగ్యానికి దోహదం
- తుమ్మలగుంటలో ఉచిత వైద్య శిబిరం
- సందర్శించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్, ఆగస్టు 13, మనం న్యూస్: ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు వైద్య శిబిరం దోహదం చేస్తుందని, నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యమే తమ బాధ్యత అంటూ.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తుమ్మల గుంట, ఉప్పరపల్లి గ్రామాల్లో జరిగే ఉచిత వైద్య శిబిరాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు 2024 చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు సందర్శించారు. అనంతరం వైద్య పరీక్షలకు విచ్చేసిన ప్రజలను వారు ఆప్యాయంగా పలకరించారు. రక్త నమూనా సేకరణను పరిశీలించారు. వైద్య సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా తరువాత ప్రతి ఒక్కరి శరీరంలో అనేక రకాల మర్పులు చోటు చేసుకుంటున్నాయని ఆ క్రమంలో ప్రతి ఒక్కరూ ఉచిత రక్త పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతులుగా జీవనం సాగించాలని సూచించారు. మరో వారం రోజుల్లో మీ మొబైల్ ఫోన్ కి రక్త పరీక్షల ఫలితాలు వస్తాయని మోహిత్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయా రిపోర్టులు నేపథ్యంలో వైద్య సేవలను డాక్టర్లు అందజేస్తారని వివరించారు. ఉచిత రక్త పరీక్షల నిర్వహణ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకన్నా ఎక్కువ బాధ్యత తీసుకుని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్నందుకు అక్కడి జనం సంతృప్తి వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి సేవలో మంత్రి



సోమల, ఆగస్టు 13, మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం ఎర్రాతి వారి పల్లెలో బురుజుబండపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామిని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. మంత్రివర్యులు సతీసమేతంగా మొదట మహాగణపతిని, మహేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయం చేరుకుని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, మంత్రి పిఏ ముని తుకారం సోమల సచివాలయ కన్వీనర్ మంజునాథ్, డాక్టర్ జయకుమార్, నెల్లిమంద బాబురావు,పీఆర్వో కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



కాణిపాకం, ఆగస్టు 13, మనం న్యూస్: శ్రీ స్వామివారి ఆలయంలో నందు కొనసాగుతున్న భక్తుల రద్దీ, ఆలయంలో క్యూలైన్లో పోటెత్తిన భక్తులు చంటి బిడ్డ తల్లులకు వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి ఆలయ అధికారులు పర్యవేక్షణలో మాత్రమే స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రపంచ అవయవదాన కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : గుడిపల్లి మండలంలోని కస్తూరి బాలికల పాఠశాలలో ఆదివారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం కు చెందిన పుట్ హెండ్స్ టు గేదర్ టీమ్ మాఫ్ డాన్స్ ద్వారా అవయవదానం పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ అవయవ దానం అనేది అన్ని దానాల్లో కెల్లా గొప్పదని , అవయవ దానం వలన మరో ప్రాణానికి మన ప్రాణం పోసిన వారమవుతామని కాబట్టి మనం చనిపోయిన తర్వాత మనకు అవసరం లేని మన అవయవాలను మరొకరికి దానం చేస్తే ఓ ప్రాణాన్ని కాపాడిన వారము అవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్స్ క్లబ్ కోశాధికారి పిజి సెల్వం, డైరెక్టర్లు శివకుమార్, లెనిన్, మతీన్ ,సెంథిల్, పుట్ హెండ్స్ టు గేదర్ అబ్దుల్లా వారి టీమ్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



అనంతపురం, ఆగస్టు 13, మనంన్యూస్ : ఈనెల 15వ తేదీన నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 77వ భారత స్వాతంత్రదినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మైదానంలో కలియ తిరిగి కార్యక్రమాలకు సంబంధించిన పనులను ఆయా శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకావిష్కరణ, వివిఐపిలకు, ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ముఖ్యంగా సిట్టింగ్ ఏర్పాట్లు, పోలీస్ మార్చ్ ఫాస్ట్, శకటాల ప్రదర్శన, ఆహుతులకు త్రాగునీటి సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, అవార్డుల ప్రధానం, తదితర ఏర్పాట్లపై దష్టిని సారించాలని ఆదేశించారు. గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కషి చేయాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన పెరేడ్ గ్రౌండ్‌ను త్వరితగతిన సిద్ధం చేయాలని, అవసరమైన ఏర్పాట్లను. వెంటనే పూర్తి చేయాలన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, డిఆర్డిఏ, డ్వామా ఐసిడిఎస్, ఇరిగేషన్, హౌసింగ్, తదితర అన్ని శాఖల పరిధిలో అమలు చేస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పథకాలను తెలియజేసేలా శకటాలను రూపొందించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో నిర్వహించే స్టాల్స్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. దేశభక్తిని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా పాఠశాల విద్యార్థులను ఎంపిక చేయడం చేపట్టాలన్నారు. పెరేడ్ గ్రౌండ్లో బ్యారికేడ్ల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కల్పన, విద్యుత్ సరఫరా, మెడికల్ క్యాంప్ ఏర్పాటు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచడం, తదితర అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు విజయ భాస్కర్ రెడ్డి, హనుమంతు, ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ పిడి కేశవ నాయుడు, డిఈఓ సాయిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిపిఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జేడి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఎపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఉద్యాన శాఖ డిడి రఘునాథరెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఐసిడిఎస్ పిడీ శ్రీదేవి, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ సమస్య పరిష్కారంలో దృష్టిలోపం

- 370 ఆర్టికల్‌తో మరింత జటిలంగా సమస్య
- విభజనతో పాటే కాశ్మీర్ కాష్టం

న్యూఢిల్లీ, ఆగస్ట్ 13 : బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లడం వల్ల పాక్‌తో నేటికీ మనం అనేక విషయాల్లో పోరాడుతూనే ఉన్నాం. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. 370 ఆర్టికల్‌లో నెహ్రూ మరింత జటిలం చేశారు. కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాలను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యక్రుత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల పెరుగుదలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశిరచింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించా ల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పది లక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారిపోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్నదంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్‌లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారంలేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు. భారత్ పాక్ యుద్ధ సమయాల్లో అనేక విధాలుగా అవకాశం వచ్చినా కాశ్మీర్ సమస్యలను పట్టించుకోలేదు.

## శరద్ పవార్-అజిత్ రహస్య భేటీ..!

- మహా రాజకీయాల్లో మళ్లీ చర్చ



ముంబయి, ఆగస్టు 13 : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్‌పై.. అజిత్ పవార్ వర్గం తిరుగుబాటు చేసి మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరిన విషయం తెలిసిందే. అనంతరం ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజిత్ పవార్, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌ల మధ్య దూరం పెరిగింది. ఇటీవల శరద్ పవార్ను అజిత్ వర్గం పలు సార్లు కలిసినప్పటికీ అందుకు సంబంధించిన సమాచారం బయ టకు వెల్లడైంది. కానీ ఈసారి మాత్రం ఇద్దరు నేతలు రహస్యంగా భేటీ అయ్యా రనే వార్తలు మహారాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ స్పందిస్తూ.. అది సీక్రెట్ మీటింగ్ కాదన్నారు. కానీ, వారిమధ్య ఏం సంభాషణ జరిగిందో తనకు తెలియదన్నారు. శరద్ పవార్‌తో పాటు ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌లు పుణెలోని ఓ వ్యాపారవేత్త ఇంట్లో శనివారం భేటీ అయ్యారు. కొరేగావ్ పార్కులో ఉన్న ఇంటికి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో శరద్ పవార్ వెళ్లినట్లు వార్తా ఛానళ్లలో కనిపించింది. ఐదు గంటలకు ఆయన బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఓ గంట తర్వాత అజిత్ పవర్ కారు కూడా ఆ ప్రాంగణం నుంచే బయటకు వచ్చారు. అక్కడున్న మీడియా కంటకనపడకుండా వెళ్లిపోయారు. దీంతో వీరిమధ్య రహస్య భేటీకి కారణమేంటనే విష యం చర్చనీయాశమయ్యింది. దీనిపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మాట్లాడుతూ.. అది రహస్య భేటీ కాదన్నారు. శరద్ పవార్‌తో కలిసి తాను కూడా వెళ్లానని.. కొద్దిసేపటికే బయటకు వచ్చానని అన్నా రు. వారిద్దరి మధ్య ఏం సంభాషణ జరిగిందనే విషయం మాత్రం తనకు తెలియదన్నారు. అజిత్ పవార్ వర్గంలో చేరతారా? అని వచ్చిన ప్రశ్నలకు బదులిస్తూ.. ఇరు వర్గాలు కూడా శరద్ పవార్ తమ అధినాయకుడనే విషయాన్ని గట్టిగా చెబుతున్నాయన్నారు. ఎన్సీ పీలో ఎటువంటి విభజన లేదన్నారు. మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పవార్ల భేటీపై తనకు సమాచారం లేదని చెప్పారు.

# వడ్డర్లపై దాడి అమానుషం

- దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



హిందూపురం రూరల్, ఆగస్టు 13, మనంన్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వెంకటరమణ పల్లి గ్రామంలో వడ్డెర్లపై జరిగిన దాడి ఆమానుషమని వడ్డెర్ల రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవల్ల మురళి రాష్ట్ర వడ్డెర సంఘం నాయకుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లుకుంట అంజినప్పలు పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ నాయకుల దాడిలో తీవ్ర గాయపడి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర్లపైన దాడి చేయడం హేయమైన చర్యని, ఇలా పేద వర్గాలపై దాడులకు పూనుకుంటున్న వైసీపీ ప్రభుత్వం త్వరలో కాలగర్భంలో కలిసిపోతుందన్నారు. వడ్డర్లు కూలీ నాలి చేసుకుంటూ రాళ్లు కొట్టుకొని బతికే వారన్నారు. అటువంటి వారిపై అతి క్రూరంగా దాడి చేయడం వైసీపీ నాయకుల దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. పశువులను బాదినట్లుగా క్రికెట్ స్టాంప్స్, బ్యాట్‌లతో దాడిచేయడం చూస్తే వైసిపి దౌర్జన్యాలకు అద్దం పడుతుందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం త్వరలో కాలగర్భంలో కలిసిపోతుందని వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. వడ్డర్లు ఒక్కసారి కన్నెర్రచేస్తే మీరు ఎక్కడ ఉంటారో ఓసారి ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికైనా వడ్డెర్లపై దాడిచేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి అన్నారు. ఈ సందర్భంగా తీవ్రంగా గాయాలు పాలై చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సాయంతో పాటు, వైద్యానికి సంబంధించిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రరాష్ట్ర వడ్డెర సాధికారిక కమిటీ డైరెక్టర్ పరిగి వడ్డె అన్నమయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర సంఘం కార్యనిర్వాహ కార్యదర్శి వెంకటపల్లి శ్రీనివాసులు, జిల్లా యువజన వడ్డెర సంఘం జరిపిటి పరుశురాం, సింగనమల నియోజకవర్గం వడ్డెర సంఘం అధ్యక్షులు గంప పెద్దన్న, గోరంట్ల వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ముని కుమార్, హిందూపూర్ టిడిపి కౌన్సిలర్ వడ్డే దుర్గ నవీన్, వడ్డే సునీల్, వడ్డెర సంఘం మహిళ నాయకురాలు అంజలి, అక్కలప్ప, గోరంట్ల నాగరాజు, తదితర వడ్డర్లు ఉన్నారు.

# ఎమ్మెల్యే వైవీఆర్‌కు గజమాలతో స్వాగతం



పామిడి, ఆగస్టు 13, మనంన్యూస్ : మండల పరిధిలోని ఎద్దులపల్లి గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి, చెన్నకేశవ రెడ్డి అధ్వర్యంలో సీనియర్ నాయకులు జానికిరామిరెడ్డి, సొరకాయలపేట గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారికి అమలు చేసిన పథకాల వలన ప్రజలు ఎలా ఉన్నారో వాటి ద్వారా లాభాన్ని తెలియ జేస్తూ జగనన్నకి మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరి ఆశీర్వాదం ఉండాలని ప్రతి ఒక్కరూ సమస్యలను వాటిని పరిష్కరించడమే ప్రజల అభివద్ధి ధ్యేయంగా వైసీపీ పార్టీ జగన్ మోహన్ రెడ్డి అందుకొరకు మేమంతా ఆయన అడుగు జాడల్లో నడాలని ముందుకు వెళుతున్నామని గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ మురళి రెడ్డి గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ సునీల యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సచివాలయాల టౌన్ కన్వీనర్ ఆసిఫ్, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ లక్ష్మి, మైనార్టీ టౌన్ కన్వీనర్ రజాక్, పామిడి మహేష్, బట్టి సూరి రెడ్డి, ఎద్దులపల్లి ప్రసాద్, కండ్లపల్లి సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, గజరాం పల్లి అనిమిరెడ్డి, నీలూరు హరినాథ్, కుమార్ రెడ్డి, పౌరం అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, చుక్కలూరు దిలీప్ రెడ్డి, బోయ రామచంద్ర, ఎద్దులపల్లి కిరణ్ రెడ్డి, నాయకులు ఆర్‌సీ వెంకట్రాంరెడ్డి సర్పంచ్, ఎద్దులపల్లి సచివాలయ పట్టణ కన్వీనర్ జోజోడు కుమార్, మాజీ కౌన్సిలర్ రామకష్ణారెడ్డి, మహేష్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక వైసీపీ నాయకులు, ఐదవ వార్డ్ కష్ణారెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబంది ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వెరిఫికేషన్ కీలకం

- పట్టణాల్లో ఏరియాల్లో దొంగ ఓట్లకు అవకాశం ఉంటుంది
- ప్రతి ఓటరును కలవండి
- గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- కదిరి నియోజకవర్గ పరిశీలకులు బాలిశెట్టి హరిప్రసాద్ దిశ నిర్దేశం



కదిరి, ఆగస్టు 13, మనంన్యూస్ : కదిరి నియజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కదిరి నియోజకవర్గ పరిశీలకులు బి.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రసాద్ అధ్యక్షతన ఆరు మండలాల కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన దొంగ ఓట్లను తొలగించి వైసిపికి అనుకూలమైన దొంగ ఓట్లు నమోదు చేసేందుకు వైకాపా ప్రయత్నాలు చేస్తుందని వీటిపై ప్రతి బూతులు స్థానిక టిడిపి నాయకులు ప్రతి ఓటర్లు కలిసి సర్వేలో పాల్గొనాలన్నారు, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు, పట్టణాల్లో మరియు స్లం ఏరియాలో దొంగ ఓట్లు ఎక్కువ ప్రభావితం చేసేందుకు అవకాశం ఉందని ప్రతి కార్యకర్త ప్రతి ఓటర్ను కలిసి ఓటర్ వెరిఫికేషన్ జాగ్రత్తగా నిశితంగా పరిశీలించాలని వారు కార్యకర్తలకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు కదిరి రెడ్డి బాషా,కదిరి రూరల్ హరిక్రిష్ణ, తలపులు ముబారక్,గండ్లపెంట కొండయ్యా, నల్ల చెరువు రాజశేఖర్, తనకళ్ళు రెడ్డి శేఖర్ రెడ్డి క్లస్టర్ ఇన్చార్జ్లు గుత్తా ప్రసాద్, పవన్ కుమార్,రమేష్ బాబు, గంగరాజు,ˊవారి, రమణ, పాల్గొన్నారు,

## సమాజంలో విద్య సేవలు అన్ని వర్గాలకు అందాలి

- అధ్యక్షుడు అసుండి, నాగరాజు గౌడ వెల్లడి




బళ్లారి, ఆగస్టు 13, మనం ప్రతినిధి: విద్యావంత సమాజం ఎది గేందుకు కోసం, అన్నివరాలకు విద్యాసేవలు అందా ల్సిన అవసరం ఎంతైనా ఉందని,స్పేట విజయనగర డిగ్రీ కళాశాల చైర్మన్, అసుండి నాగరాజు గౌడ అభిప్రాయపడ్డారు. ఒక దేశం సంపూర్ణంగా అభివద్ధి చెం దాలంటే, అన్ని రంగాలలో విప్లవాత్మకమైన విజయాలు సాధించాలంటే, దేశంలో విద్యావంతుల శాతం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1964లో స్పేట్ పట్టణంలో, అతి తక్కువ మంది విద్యా ర్థులతో ప్రారంభమైన కళాశాల అంచలంచెలుగా 5000 మంది విద్యా ర్థులకు సేవలందించే స్థాయికి ఎదిగిందని తెలిపారు. పుస్తకాల జ్ఞానం తోపాటు నేటి విద్యార్థులకు, పోటీతత్వ పరీక్షలకు అవసరమయ్యే విజ్ఞానం అందించాల్సిన బాధ్యత కూడా విద్యాసంస్థలకే ఉందన్నారు. తమ కళాశాలలో అన్ని డిగ్రీ కోర్సులతోపాటు పరిశోధన శాఖలో పని చేసే స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. విద్యార్థులకు అవసరమయ్యే హాస్టల్ క్రీడా మైదానం కంప్యూటర్ సైన్స్ ల్యాబ్లు ఏర్పాటు చేయడమే కాకుండా పేద విద్యార్థులకు ఫీజులలో రాయితీలతో పాటు ఉచితంగా యూనిఫామ్‌లుకూడా తామే సమకూరుస్తున్న విషయాన్ని తెలిపారు.

## శివాలయం వీధిలో సీసీ రోడ్డుని ఏర్పాటు చేయండి

రాప్తాడు, ఆగస్టు 13, మనంన్యూస్ :రాప్తాడు మండల పరిధిలోని ప్రసన్నయపల్లి పంచాయతీలోని చిన్మయ నగర్‌లోని నాలుగో క్రాస్ (శివాలయం రోడ్డు)లో సీసీ రోడ్డును నిర్మించాలని ఆ కాలనీవాసులు కేతిరెడ్డి పరంధమా రెడ్డి, రాజా, గణేష్, సతీష్, రామాంజనేయులు, రామ్మోహన్ రెడ్డి, ధనుంజయ, నాగమణి, నీరజ, భారతి తదితరులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్మయ నగర్ నుంచి బెంగళూరు, చెన్నై, హైవే మీదకు వెళ్లాలంటే శివాలయం రోడ్డు మీదుగానే వెళ్లాలన్నారు. వర్షాలు వాహనాలు ఎక్కువగా తిరగడం వలన శివాలయం రోడ్డు పూర్తిగా దెబ్బతిని పాడు పడిపోయిందన్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు, నడిచి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శివాలయం రోడ్డును గత టిడిపి ప్రభుత్వంలో వేశారని దీంతో రోడ్డు దెబ్బతిన డంతో గుంతలు ఏర్పడ్డాయని, శివాలయానికి వచ్చే భక్తుల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. శివాలయం రోడ్డును నిర్మించాలని గత నాలుగేళ్లుగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు, ఎంోపీ, జడ్పిటిసి,ఎంపీడీవో, ఎమ్మెల్యేకు వినతి పత్రంఇచ్చిన మా సమ స్య పరిష్కారం కాలేదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శివాలయం రోడ్డుకు నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఉన్న పాత రోడ్డును మరమ్మతులైన చేపించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికీ స్పందించకపోతే మా సమస్యను జిల్లా కలెక్టర్, సీఎం జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకు వెళ్తామని వారుతెలిపారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- ఏఐడిఎస్ఓ జిల్లా కార్యదర్శి కే మంజునాథ్



బళ్లారి, ఆగస్టు 13, మనం ప్రతినిధి :నేడు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదిరి స్తున్న పలుసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించిన నాడే విద్యారంగం అభి వద్ధి చెందుతుందని, ఏఐడిఎస్ఓ జిల్లా కార్య దర్శి కంబళి మంజునాథ్ పేర్కొన్నారు. గతంలో ఉన్న మూడు సంవత్స రాల డిగ్రీ కోర్సులను మళ్ళీ ప్రవేశపెట్టే అంశంపై ప్రభుత్వం ఆలోచన సమంజ సమే అయినా విద్యార్థులకు ఒరిగేది ఏ మీ లేదన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు, ఉపన్యాసకుల నియామ కం, హాస్టల్‌ల నిర్వహణ, సకాలంలో విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ లాంటి అంశాలపై దష్టి సారించాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు.

## మణిపూర్ అల్లర్లు..

- సీబీఐ చేతికి మరో 9 కేసులు!

ఇంఫాల్, ఆగస్టు 13 : మణిపూర్ విధ్వంసానికి సంబంధించి మరో 9 కేసులను సీబీఐ దర్యాప్తు చేయనుంది. దాంతో ఈ కేంద్ర దర్యాప్తు సంస్థ విచారిస్తున్న కేసుల సంఖ్య 17కు చేరుకోనుంది. అయితే.. సీబీఐ విచారణ కేవలం 17 కేసులకే పరిమితం కాబోదని ఉన్నతాధికారులు వెల్లడించారు. మహిళలపై నేరాలు, లైంగిక దాడులకు సంబంధించిన ఎలాంటి కేసులు వెలుగులోకి వచ్చినా సీబీఐ వాటిని పరిగణలోకి తీసుకొని వేగంగా దర్యాప్తు చేస్తుందని అధికారులు తెలిపారు. ఘర్షణలు మొదలైన తొలినాళ్లలో ఇద్దరు మహిళలను నగ్నంగా తిప్పిన కేసు సహా ఎనిమిది కేసులు ప్రస్తుతానికి సీబీఐ చేతిలో ఉన్నాయి. చురాచంద్‌పూర్ జిల్లాలో చోటు చేసుకున్న మరో లైంగిక వేధింపుల కేసును కూడా సీబీఐ దర్యాప్తు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలోని రెండు జాతుల మధ్య ఘర్షణల నేపథ్యంలో.. అధికారులపై సైతం వర్గ ముద్ర పడుతోంది. దాంతో ఎలాంటి పక్షపాత ఆరోపణలకు తావు లేకుండా మణిపూర్‌లో తమ కార్యకలాపాలు కొనసాగించడం సీబీఐకి పెను సవాలుగా మారింది. సీబీఐ విచారి స్తున్న చాలా కేసులు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల (అత్యాచారాల నిరోధక) చట్టానికి సంబంధినవి ఉన్నాయి. వీటిని డీఎస్పీ స్థాయి ర్యాంక్ అధికారి విచారిస్తారు. అలా కుదరనీ పక్షంలో సీబీఐ ఎస్పీలు ఈ కేసులను పర్యవేక్షించే అవకాశం ఉంది. వివిధ కేసుల్లో సీబీఐ సేకరిస్తున్న అన్ని రకాల ఫోరెన్సిక్ శాంపిళ్లను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి పంపిస్తోంది. మహిళలపై జరుగుతున్న నేరాలను దర్యాప్తు చేయడానికి సీబీఐ మహిళా అధికారులను నియమించింది. బాధితుల స్టేట్‌మెంట్ నమోదు చేయడం, అనుమానితులను ప్రశ్నించడం తదితర విషయాల్లో వారి సేవలను వినియోగించుకుంటోంది.



## ఆ సీఎంకు చదువు రాదు..

- ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌కు మధ్య విబేధాలు ఉన్నాయన్న సంగతి తెలిసిందే . చాలా సందర్భాల్లో ప్రశాంత్ కిషోర్ బీహార్ సీఎంపై విమర్శలు చేశారు. తాజాగా మరోసారి నితీశ్ కుమార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు ప్రశాంత్ కిశోర్. నితీశ్ కుమార్ కేవలం 9వ తరగతి మాత్రమే చదివారన్నారు పీకే. ఇక ముందూ కూడా ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు బాధ్యత గల సీఎం పదవిలో ఉండి కూడా బీహార్లో నిరక్షరాస్యత మరింత పెరగాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. నిరక్షరాస్యులైతే చదువురాని తనకే ఓట్లేస్తారనేది నితీశ్ ఆలోచన అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్ఠం చేయడానికి నితిశ్ ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, బీహార్ కూలీల రాష్ట్రంగా మారిపోవడానికి నితిశ్ కుమారే కారణమని మండిపడ్డారు. ఆయనకు అనేక విషయాలపై అవగాహన తక్కువని కావాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రశ్నించండని మీడియా ప్రతినిధులకు సూచించారు. ఆయన తప్పకుండా దానికి సమాధానాన్ని దాటవేస్తారని ధీమా వ్యక్తం చేశారు ప్రశాంత్ కిషోర్.

## పాక్‌లో చైనీయులపై కాల్పులు..

- జిన్‌పింగ్ ఆదేశాలు ఇవే..



ఇస్లామాబాద్, ఆగస్టు 13 : దాయాది దేశం పాకిస్తాన్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. పాక్‌లో ఉన్న చైనా ఇంజినీర్ల వాహనాలపై ఉగ్రవాదులు దాడి చేశారు. కాగా, ఈ ఘటనలో చైనా ఇంజినీర్లు చనిపోయినట్టు.. భద్రతా సిబ్బంది ఒకరు గాయపడినట్లు సమాచారం. ఇక, దాడికి పాల్పడిన ఇద్దరు ఉగ్రవాదులను వారు మట్టుబెట్టారు. వివరాల ప్రకారం.. బలూచిస్తాన్లోని గ్వాదర్ వద్ద చైనాకు చెందిన ఇంజినీర్ల వాహనాలపై ఉగ్రదాడి జరిగింది. స్థానికంగా ఉన్న ఫకీర్ కాలనీ వంతెనపైకి చైనా ఇంజినీర్లకు చెందిన ఏడు వాహనాలు చేరుకోగానే రెబల్స్ కాల్పులు జరిపారు. దాదాపు రెండు గంటల పాటు కాల్పులు జరిగాయి. ఈ దాడికి తాము బాధ్యత వహిస్తున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన మజీద్ బ్రిగేడ్ పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇక, ఉగ్రవాదుల కాల్పుల్లో ఒక చైనా ఇంజినీర్లు చనిపోయినట్టు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది ఒకరు గాయపడినట్లు అక్కడి మీడియా పేర్కొంది.

### చైనా అలర్ట్..

మరోవైపు.. చైనా భద్రతా సిబ్బంది ఎదురు దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు మృతిచెందారు. ఇదిలా ఉండగా.. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు(ఆగస్టు 14)న ఉగ్రవాదుల దాడులు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఈ దాడితో పాక్లో ఉన్న చైనా దౌత్యకార్యాలయం అప్రమత్తమైపోయింది. పాక్లోని బలూచిస్తాన్, సింధ్ ప్రావిన్స్‌లోని చైనీయులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇళ్లలోనే ఉండిపోవాలని సూచించింది. కాగా, ఇటీవలి కాలంలో పాకిస్తాన్లో చైనీయులపై దాడులు ఎక్కువయ్యాయి. గ్వాదర్ పోర్టుపై చైనా పెత్తనం చేయడంతో స్థానికులు కూడా ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే దాడులు జరగడం గమనార్హం.

## హైదరాబాద్‌లో ఎకరం రూ.100 కోట్లకు కులం పెంచిందా?

- రాజధాని రైతులతో లోకేశ్ ముఖాముఖి

తాడికొండ, ఆగస్టు 13 (మనం న్యూస్): దక్షిణాఫ్రికాను ఆదర్శంగా తీసుకుని సీఎం జగన్ మూడు ముక్కలాట ఆడుతున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దుయ్యబట్టారు. రావెలలో 'అమరావతి ఆక్రందన' పేరుతో రాజధాని రైతులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడుతూ.. 'నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోయి.. నాలుగేళ్లు అయ్యింది. దుర్గగుడికి వెళ్తే పోలీసులు అడ్డుకుని కొట్టారు. బూటుకాళ్లతో తన్నారు. పొలాల్లో పనిచేసే కూలీలను పలు చోట్లకు తీసుకెళ్లి ఇబ్బంది పెట్టారు. మేం ఏమైనా దొంగలమా? నక్సలైట్లమా? రాజధాని కోసం భూములు ఇవ్వడమే మేం చేసిన తప్పా?'' అంటూ లోకేశ్ ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. రాజధాని రైతుల ప్రశ్నలకు లోకేశ్ సమాధానం ఇచ్చారు. అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండండి.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇచ్చారు. ''అభివృద్ధి వికేంద్రీకరణను చేసి చూపించిన వ్యక్తి చంద్రబాబు. చిత్తూరు, నెల్లూరు. ప్రకాశం జిల్లాలకు అనేక పరిశ్రమలు తెచ్చాం. గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు తెచ్చాం. విశాఖ జిల్లాకు అదానీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ పరిశ్రమలు తెచ్చాం. 5 కోట్ల ఆంధ్రుల కోసం ఏటా 3 పంటలు పండే భూములను అమరావతి రైతులు త్యాగం చేశారు. ఎన్నికల ముందు అమరావతికి జై కొట్టిన జగన్.. ఎన్నికల తర్వాత మాట తప్పారు.. మడమ తిప్పారు. అమరావతి రైతులను అన్ని రకాలుగా అవమానించారు. 3 రాజధానులు అంటున్నారు. ఎక్కడైనా ఒక్క ఇటుక వేశారా? హైకోర్టును కర్నూలుకు తరలిస్తామని సీజేను ఎప్పుడూ అడగలేదు. విశాఖ ప్రజలను కూడా జగన్ మోసం చేస్తున్నారు.



# గిరిజనులే అడవుల నిజమైన యజమానులు

అడవుల్లో వారి జీవనాధారాలు మీకు కావాలా?
వారి ఉనికి అయిన భూములను మీరు లాక్కుంటారా?
వారిని దిక్కులేకుండా వనవాసీలుగా అడవుల్లో ఉండమంటారా?
ఇదేం పద్మవ్యూహం మోడీ జీ అని రాహుల్ ప్రశ్న

వాయ్నాడ్, ఆగస్టు 13 : ఆదివాసీలను అన్ని విధాలుగా అడవులకే పరిమితం చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాయ్నాడ్ లోక్‌సభ సభ్యత్వ పునరుద్ధరణ తరువాత తొలిసారిగా రాహుల్ ఎంపిగా ఈ ప్రాంతంలో మూడు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంపై విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం చాలా తెలివిగా ఆదివాసీలను అణచివేసేందుకు యత్నిస్తోందని, గిరిజనులు, ఆదివాసీలు వనవాసీలు అంటూ వారి స్థావరాలను అడవులకు పరిమితం చేస్తోందన్నారు. వారిని ఆదివాసీలని పిలవాల్సి ఉంది. కానీ ఉద్దేశపూరితంగానే వారిని వనవాలని సంబోధిస్తున్నారని ఇదేం న్యాయం అని ప్రశ్నించారు. రాజస్థాన్‌కు చెందిన గిరిజనుల అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం లాక్కుని, బడా పారిశ్రామికవేత్తలకు తక్కువ ధరలకు కట్టబెడుతోందని, వనవాసీలకు అటవీభూములు ఎందుకు అని నిలదీస్తోందని, దీనిని తాను అక్కడ ఎండగట్టినట్లు తెలిపిన రాహుల్ దేశంలో ఎక్కడా గిరిజనులకు అన్యాయం జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనులను అటవీ భూముల నిజమైన పట్టాదార్లుగా ప్రకటించాల్సి ఉంది. తరాలుగా ఈ భూములు వారివే. అయితే కేంద్రం వారి భూములు వారి హక్కులు, వారి జీవనాధారాలు, చివరికి వారి ఆచార వ్యవహారాలు, వేషభాషలపై కూడా దాడికి దిగుతూ వారిని కేవలం జంగిల్స్‌కు పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు. తన సొంత నియోజకవర్గంలో పర్యటన దశలో రాహుల్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానికంగా డాక్టర్ అంబేద్కర్ జిల్లా స్మారక క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో హెచ్టి కనెక్షన్ ఆరంభం తరువాత రాహుల్ మాట్లాడారు. కేంద్రం కేంద్రంలోని పెద్దలు తరచూ గిరిజనులను వనవాసిలని పిలవడం వెనుక చాలా విషపూరిత విషయం ఉందని విమర్శించారు. అటవీభూముల సొంతదార్లనుంచి భూములు లాక్కోవడం పైగా వారిని అడవులకు పరిమితం చేసేలా మాట్లాడటం వంటి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని తెలిపారు. విస్తారిత అడవుల భూములను కావాలనే పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయని, ఇదో పెద్ద కుట్ర అని విమర్శించారు. చివరికి గిరిజనులు అడవులకు పరిమితం, అడవిమనుష్యులు అడవులకే పరిమితం కావాలనే కట్టడి చేయడం దారుణం అన్నారు. అడవుల్లో వారి జీవనాధారాలు మీకు కావాలా? వారి ఉనికి అయిన భూములను మీరు లాక్కుంటారా? కానీ వారిని దిక్కులేకుండా వనవాసీలుగా అడవుల్లో ఉండమంటారా? ఇదేం పద్మవ్యూహం అని రాహుల్ మోడీని ప్రశ్నించారు.

బిజెపి పాటిస్తోన్న వనవాసీ పద్ధతిని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. వనవాసీ అని వ్యవహరించడం చరిత్రను వక్రీకరించడమే, గిరిజనుల సంప్రదాయాలను కాలరాయడమే, దేశంతో వారి సంబంధాలను తుంపివేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్‌కు సంబంధించి గిరిజనులు ఆదివాసీలు, వీరికే అటవీ భూమి దక్కుతుంది. అంతేకాకుండా వీరు కేవలం ఒక్క ప్రాంతానికే నిర్దేశితులు అయి ఉండాల్సిన అవసరం లేదని, మొత్తం భూగోళం వీరి ప్రయోజనాలకు ఉపయోగపడాల్సి ఉందన్నారు. ఇప్పటికే దండిగా అడవులను దహించి వేసి, వనసంపదలను నాశనం చేసి, తీరిగ్గా ఇప్పుడు కాలుష్యం ఏర్పడిందని చెప్పి తరచూ పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ అంటూ పడికట్టు పదాలకు దిగడం కొందరి తంతు అయిందన్నారు. ఆదివాసీలు వేల సంవత్సరాలుగా తాముండే అడవులను పరిరక్షిస్తూ , పర్యావరణకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారని, వారే నిజమైన పర్యావరణ పరిరక్షకులు అని తెలిపారు.

## మహారాష్ట్ర ఆసుపత్రిలో మరణ దారుణాలు

థానే, ఆగస్టు 13 : మహారాష్ట్రలోని థానేలో ప్రభుత్వాసుపత్రిలో ఒక్కరోజే భారీ సంఖ్యలో రోగులు మృతిచెందిన ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. థానేలోని కల్వాలో ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్పత్రిలో 24గంటల వ్యవధిలో 18మంది మృతి చెందినట్టు పురపాలక శాఖ కమిషనర్ అభిజిత్ బంగార్ ఆదివారం సాయంత్రం వెల్లడించారు. వీరిలో 10 మంది మహిళలు ఉండగా.. ఎనిమిది మంది పురుషులు ఉన్నట్టు తెలిపారు. మృతుల్లో థానే నగరానికి చెందినవారు ఆరుగురు ఉండగా.. కల్యాణ్‌కు చెందినవారు నలుగురు, షాపూర్ నుంచి ముగ్గురు, భీవాండి, ఉల్హాస్నగర్, గోవండి (ముంబయి) నుంచి ఒక్కొక్కరు; మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. వీరిలో 12మంది 50 ఏళ్ల పైబడినవారు ఉన్నట్టు వెల్లడించారు.



**పరిస్థితిపై సీఎం ఆరా.. దర్యాప్తునకు కమిటీ!**

ఈ ఘటనతో థానే ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నెలకొన్న పరిస్థితులపై సీఎం ఏక్నాథ్ శిందే ఆరా తీశారని అభిజిత్ బంగార్ తెలిపారు. అలాగే, దీనిపై దర్యాప్తునకు స్వతంత్ర కమిటీ ఏర్పాటుకు ఆదేశించినట్టు చెప్పారు. మృతి చెందిన రోగులు కిడ్నీలో రాళ్లు, దీర్ఘకాలిక పక్షవాతం, న్యుమోనియా తదితర సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారన్నారు. ఆస్పత్రిలో వీరికి అందిన చికిత్సపై దర్యాప్తు జరుపుతామని, మృతుల కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను రికార్డు చేస్తామన్నారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి పాల్పడినట్టు కొందరు ఆరోపించడం తీవ్రమైన విషయమని.. దీనిపైనా కమిటీ విచారిస్తుందన్నారు.

అంతకముందు, 24గంటల వ్యవధిలో 17మంది మృతిచెందినట్టు మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తానాజీ సావంత్, పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోగ్యం విషమించాక ఆస్పత్రిలో చేరడం, వయో భారం రీత్యా ఈ మరణాలు సంభవించినట్టు ఆస్పత్రి అధికారులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు. 24గంటల వ్యవధిలో 17మంది రోగులు మరణించిన ఘటనపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సావంత్ ఆస్పత్రి డీన్‌ను ఆదేశించారు.

ఈ ఘటనపై థానే పురపాలక శాఖ అధికారులు సైతం స్పందించారు. ఈ మరణాలను విశ్లేషిస్తున్నామని, రికార్డులను తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ మరణాలపై థానే డీసీపీ గణేశ్ గావ్డే మాట్లాడుతూ.. సాధారణంగా అయితే రోజూ ఆరుగురు లేదా ఏడుగురు మృతి చెందినట్టు తమకు సమాచారం వస్తుంటుందని.. కానీ ఈసారి 24గంటల్లో 17మంది రోగులు మృతిచెందినట్టు ఆస్పత్రి అధికారులు చెప్పారన్నారు. ఆరోగ్యం విషమించిన స్థితిలో కొందరు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందారని.. ఇంకొందరు వృద్ధాప్యంతో మృతి చెందినట్టు ఆస్పత్రి యాజమాన్యం తమకు చెప్పిందన్నారు. పెద్ద సంఖ్యలో మరణాల నేపథ్యంలో ఆస్పత్రి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఉండేందుకు పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించినట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఆస్పత్రి డీన్ సమర్పించిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ ఆస్పత్రి రాష్ట్ర వైద్య విద్య, పరిశోధన శాఖ కిందకు వస్తుందని.. వైద్య విద్యాశాఖ మంత్రి హసన్ ముష్రిఫ్ ఆస్పత్రి వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారని సావంత్ తెలిపారు.

## వేడుకలకు 1800 మంది ప్రత్యేక అతిథులు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ఈ ఏడాది 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రాత్మక ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. కాగా ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వీక్షించడానికి వివిధ రంగాలకు చెందిన దాదాపు 1800 మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన తెలిపింది. ఈ అతిథుల్లో 400 మంది సర్పంచులు(వైబ్రెంట్ విలేజెస్), వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన 250 మంది, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం లబ్ధిదారులతో పాటుగా ఉపాధ్యాయులు, నర్సులు, మత్సకారులు, శ్రామికులు తదితరులు ఉన్నట్లు ఆ ప్రకటన తెలిపింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్తరాఖండ్‌లో ఓ మారుమూల గ్రామానికి చెందిన మహిళకు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఆమె గత ఏడాదిలో మోడికి యాపిల్ పచ్చడి పంపిన మహిళ అని వార్తలు వస్తున్నాయి. అలాగే ఎర్రకోట వద్ద జరిగే వేడులను వీక్షించడానికి ప్రతి రాష్ట్రంనుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన 75 జంటలను కూడా ఆహ్వానించినట్లు ఆ ప్రకటన తెలిపింది. వీరే కాకుండా దాదాపు 17,000 మంది అతిథులకు ఈ ఇన్విటేషన్లు జారీ చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి అతిథుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది.

**ప్రత్యేక సెల్ఫీ పాయింట్లు ..పోటీలు**

ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నగరంలోని వివి.ధ ప్రాంతాల్లో ప్రత్యేక సెల్ఫీ పాయింట్లను కూడా ఏర్పాటు చేస్తున్నా రు. సెల్ఫీ పోటీలను కూడా నిర్వహించి బహేమతులను కూడా అందజేయనున్నారు.'వివిధ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి నగరం(ఢిల్లీ)లో 12 చోట్ల ప్రత్యేక సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేశాం. ఆ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకుని' మై గవ్' పోర్టల్లో అప్లోడ్ చేయవచ్చు. ఈ పోటీలు ఆగస్టు 15 నుంచి 20 వరకు జరుగుతుంది. ఒకటి కంటే ఎక్కువ ఫోటోలను కూడా పంచుకోవచ్చు. సెల్ఫీలు పంపిన వారిలో 12 మందిని ఎంపిక చేసి రూ.10 వేల చొప్పున బహుమతులు అందజేస్తాం' అని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో 2021 మార్చి12న ప్రధాని మోడీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం వద్ద ప్రారంభించిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకలు ముగుస్తాయని ఆ ప్రకటన తెలిపింది. కాగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహకంగా ఆదివారం నగరంలో సైనిక దళాల ఫుల్ డ్రెస్ రిహార్సల్ జరగనుంది. ఈ కార్యక్రమం నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు.

## గెలిచే సత్తా లేక తప్పుడు కూతలు కూస్తున్నారు

రాజమండ్రి, ఆగస్టు 13 (మనం న్యూస్): తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సన్మాన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదవులకు చట్ట సభల్లో అత్యధిక స్థానాలు ఇచ్చింది వైసీపీనేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లు యాదవులే ఉన్నారని ఆయన తెలిపారు. యాధవులను గౌరవించింది జగన్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. కష్టాల్లో తమ వెంట ఉంటా, అందరివాడిగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలిచే సత్తా లేక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తప్పుడు కూతలు కూస్తున్నారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. గత ఎన్నికల్లో టీడీపీ 23, జనసేన ఒకటి గెలుచుకున్నారని.. ఈసారి ఒకటి కూడా గెలవలేరని మంత్రి తెలిపారు. పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానని.. చంద్రబాబు, పవన్ లకు ప్రజలే బుద్ధి చెప్పుతారని మంత్రి కారుమూరి అన్నారు. మరోవైపు వాలంటీర్లను దండుపాళ్యం బ్యాచ్ తో పోల్చడం పవన్ అవివేకం అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు.

## పూర్తి స్థాయి నివేదిక సమర్పించండి

- చిన్నారి లక్షిత సంఘటనపై నివేదిక కోరిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

తిరుమల, ఆగస్టు 13 (మనం న్యూస్): తిరుమల కొండపై శుక్రవారం రాత్రి ఆరేళ్ల చిన్నారి లక్షిత.. చిరుత బారిన పడి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదికను సమర్పించవలసిందిగా టీటీడీ, అటవీ, పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ.. బాలికపై చిరుత దారుణంగా దాడిచేయడంతో ఆరేళ్ల చిన్నారి మృతి చెందిదని తెలిపారు. అంతేకాకుండా.. జూన్ 22న కర్నూల్ జిల్లాకి చెందిన 4 ఏళ్ల కౌశిక్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయంలో కూడా.. బాలల కమిషన్ కలిచి వేసిందని, ఇటువంటి దురదృష్ట సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా తగు రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు మరియు వారి కుటుంబ సభ్యులు కాలినడకన తిరుమల దేవస్థానం చేరుకునే ప్రక్రియలో భాగంగా తక్షణమే పూర్తి స్థాయి నిఘా నీడలో సీసీ కెమెరాలు, ఇనుప స్తంభాలతో అమర్చబడిన ఇనుప కంచెలు, విద్యుత్ దీపాలు , రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిందిగా కమిషన్ వారికి ఆదేశాలు ఇచ్చారు. కౌషిక్ సంఘటన జరిగిన తరువాత ఏమి చర్యలు తీసుకున్నారని.. వణ్య ప్రాణులకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలు సేకరించాలని, జరిగిన సంఘటన పై పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు వారం రోజుల్లో సమర్పించాలని నాలుగు శాఖల అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు చిన్నారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## టీటీడీ కీలక నిర్ణయం..

- 15 ఏళ్ల లోపు చిన్నారులకు మధ్యాహ్నం 2 వరకే అనుమతి

తిరుమల, ఆగస్టు 13 (మనం న్యూస్): తిరుమల నడకమార్గాలలో చిన్నారుల భద్రతపై టీటీడీ దృష్టి సారించింది. ఇవాళ కూడా అలిపిరి నడకమార్గంలో ఇద్దరు చిన్నారులు తప్పిపోయారు. దీంతో వారిని గుర్తించి తిరిగి కుటుంబసభ్యులుకు అప్పగించారు భద్రతాసిబ్బంది. మరోవైపు నడకమార్గంలో చిరుతల దాడుల నేపథ్యంలో టీడీడీక కీలక నిర్ణయం తీసుకుంది. చిన్నారుల భద్రత దృష్టా రేపటి నుంచి ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే చిన్నారులను నడకమార్గంలో అనుమతించనుంది టీటీడీ. మధ్యాహ్నం 2 గంటల తరువాత 15 సంవత్సరాలు లోబడిన చిన్నారులకు నడకమార్గంలో అనుమతి నిరాకరించింది. వన్యమృగాల సంచారం తగ్గుముఖం పట్టి తిరిగి సాధరణ పరిస్థితులు నెలకొన్న తరువాతే చిన్నారులుకు పూర్తి స్థాయిలో నడకమార్గంలో అనుమతించనున్నారు టీటీడీ అధికారులు. నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు చిన్నారులపై తిరుమలకు వెళ్లే దారిలో చిరుత దాడికి పాల్పడింది. రెండు రోజుల క్రితం చిరుత దాడిలో అక్షిత అనే చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనల నేపథ్యంలో భక్తుల భద్రత విషయంలో టీటీడీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు అలిపిరి మార్గంలో వెళ్లే పిల్లలకు ట్యాగ్ లను ఏర్పాటు చేస్తుంది టీటీడీ. తిరుమల నడక మార్గంలో ఏడో మైలు నుండి నరసింహ స్వామి ఆలయం వరకు భక్తుల బృందాలను అనుమతించనున్నారు. భక్తుల ముందు, వెనుక రోప్ పార్టీలను టీటీడీ నియమించింది. ప్రతి 40 అడుగులకు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు నిన్నటి రోజు కూడా నడకమార్గం, ఘాట్ రోడ్డులో ఐదు ప్రాంతాలలో చిరుతల సంచారిస్తున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. అలిపిరి నుంచి గాలిగోపురం వరకు మూడు ప్రాంతాలలో, గాలిగోపురం నుంచి 7వ మైలు వద్ద ప్రాంతంలో చిరుత సంచారిస్తుంది. రెండవ ఘాట్ రోడ్డు 38వ మలుపు వద్ద చిరుత తిరుగుతున్నట్లు గుర్తించారు. అయితే భవిష్యత్ లో ఎలాంటి ఘటనలు జరగకుండ ఉండేందుకు టీటీడీ అప్రమత్తమైంది.

# ప్రజల కోసం, ప్రగతి కోసమే బీఆర్ఎస్

- అన్నీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు
- తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్): ప్రజల కోసం, వారి ప్రగతి కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాసం సముదాయంలో పెద్దమందడి మండలం వెల్టూరు మల్లికార్జున కురుమ సంఘం వాసులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లేష్, చిన్న ఊశన్న, యాదయ్య, రాము, సాయన్నతోపాటు 55 మంది ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏదులలో రైతన్నల సంబరాలు విజయవంతం చేసి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్నీ వర్గాల అభ్యున్నతికి చేయూతనిస్తుందని, సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే సిఎం కేసిఆర్ ఆశయమన్నారు. ప్రజల కోసం, వారి ప్రగతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామ గ్రామాన అభివృద్ధి, గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కేసిఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్టు, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ-ముబారక్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, పేదలకు ఇళ్లు(డబుల్ బెడ్ రూం), వెనుకబడిన తరగతుల(బిసి) సమాజానికి ఆర్థిక సహాయం, ఆరోగ్యలక్ష్మి, దళిత బంధు పథకాలు తెలంగాణలో తప్ప మరెక్కడా అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుందని చెప్పారు. దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు.

**వనపర్తిపై వరాల జల్లు...**

వనపర్తికి వివిధ రకాల పనులకు భారీగా నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వరాల జల్లు కురిపిస్తుందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ రకాల పనుల కోసం మొత్తం రూ. 147.30 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అవసరమైన ప్రతి పని పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వనపర్తిని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే నా లక్ష్యమని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలోని 9 వంతెనల నిర్మాణానికి రూ. 40.50కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. సిఎం నిధుల నుండి వనపర్తి-పెబ్బేరు రహదారికి రూ. 48.50కోట్లు, కేడిఆర్ పాల్‌టెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, బాలుర, బాలికల నూతన భవనాల నిర్మాణం కోసం రూ. 22కోట్లు, వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని సీసీ రహదారులు, డ్రెయినేజీల నిర్మాణానికి రూ. 15కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుండి నూతనంగా 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ. 21.30కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వనపర్తి-నారాయణపూర్ రహదారిలో-2, పెబ్బేరు-యాపర్ల రహదారిలో-2, గోపాలపేట-నాగర్ కర్నూల్ రహదారిలో-1, పెద్దమందడి-జాతీయ రహదారి-7 మీదుగా 4వంతెనల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దమందడి మండలం మణిగిల్ల-బుగ్గపల్లి తండాల మధ్యన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 6.50కోట్లు, పెద్దమందడి మండలం దొడగుంటపల్లి-అంకూరు నూతన రహదారికి రూ. 90లక్షలు, గోపాల్‌పేట మండలం గొల్లపల్లి-రేవల్లి రహదారికి రూ. 1.80కోట్లు, శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో సెంటర్ 2 నుండి సెంటర్ 3 వరకు రహదారికి రూ. 1.25కోట్లు, శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి-శ్రీరంగాపూర్ రహదారికి రూ. 1.30కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పెబ్బేరు మండలం తిప్పాయపల్లి-గుమ్మడం క్రాస్ రోడ్ వరకు రహదారి నిర్మాణానికి రూ. 1.85కోట్లు, పెబ్బేరు మండలం రాంపూర్-రామన్నపేట రహదారికి రూ. 1.52కోట్లు, పెబ్బేరు మండలం బున్యాదిపూర్-పెబ్బేరు రహదారికి రూ. 60లక్షలు, ఘణపూర్ మండలం అప్పారెడ్డిపల్లి రహదారికి రూ. 50లక్షలు, సోలీపూర్-కోతులకుంట తండా రహదారికి రూ. 50లక్షలు, కొత్తపల్లి రహదారికి రూ. 45కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి వివరించారు. వనపర్తి పెబ్బేరు రహదారి పై గడ్డ నుండి పెద్దగూడెం తండా మీదుగా రహదారికి రూ. 1.30కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు.

# అవయవదానం మరొకరికి ప్రాణదానం

- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్) : అన్న దానం చేస్తే ఆకలి తీరుతుంది, అవయవ దానం చేస్తే మరొకరికి ప్రాణ దానం చేసినట్లుగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ తెలిపారు. ఆదివారం అవయవ దానం దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని నదులు, చెట్లు, సూర్యచంద్రులు, గాలి ఎన్నో ఎన్నెన్నో మానవాళి నుండి ఏమీ ఆశించకుండానే ఉపయోగపడుతూ మనకు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. అలాగే మనుషులు సైతం మానవ మనుగడను కాపాడాలని ఆలోచిస్తే ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. మనమంతా ప్రకృతి అందాలను ఆస్వాధించి వెళ్లిపోయే వాళ్లమేనని, కొందరు నూరెళ్లు జీవిస్తే మరి కొందరు అనారోగ్యాల వల్ల, ప్రమాదం వల్ల అర్ధాంతరంగా మృత్యువుకు చేరుతారని అన్నారు. మనం కలకాలం చిరంజీవిగా జీవించాలంటే వయస్సులో నిమిత్తం లేకుండా స్త్రీ, పురుషులు ఎవరైనా బి.పి, షుగర్, కంటి అద్దాలు ఉన్నా, ఆపరేషన్ అయినా మరణించిన 6 నుండి 8 గంటల్లోపు అవయవ దానం చేయవచ్చని సూచించారు. చనిపోయిన వెంటనే సంబంధిత సంస్థలకు సమాచారమివ్వాలని, ఆ డాక్టర్లు వచ్చే వరకు తలకింద దిండు ఎత్తుగా పెట్టాలని, కనురెప్పలు మూసి కళ్లపై ఐసు ముక్కలు గానీ, తడి గుడ్డను గానీ ఉంచి ఫ్యాన్లు ఆర్పివేయాలన్నారు. డాక్టర్లు మన ఇంటి వద్దకే వచ్చి 15 నుండి 20 నిమిషాల వ్యవధిలో నేత్రాలు సేకరించడం జరుగుతుందన్నారు. లక్షల్లో కార్నియల్ అంధులు ఉన్నారని తెలిపారు. మనసుండేలా గానీ ఆరోగ్యవంతులైన అన్ని వయస్సుల వారు ప్రమాదం వల్ల గానీ, నివారణ కాని వ్యాధి వల్ల గాని అకస్మాత్తుగా 'బ్రెయిన్ డెడ్' స్థితిలో మరణించిన వారు అవయవాలు దానం చేవచ్చన్నారు. గుండె, కాలేయం, మూత్రపిండాలు, క్లోమం (పాంకియాస్) పెద్ద, చిన్న ప్రేగులు, ఎముకలు, మూలుగ(బోన్ మ్యారో) గుండె కవాటాలు, చర్మం(పరిశోధనలో ఉన్నవి), కళ్లు సేకరించి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణానికి చేరువయిన వారికి అమర్చడం వల్ల వారికి పునర్జన్మను ప్రసాదించి మనం చిరంజీవులుగా నిలిచే అవకాశం ఉందన్నారు. మరణించిన వెంటనే నన్ను సమీప మెడికల్ కాలేజీ వారి అప్లికేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకాలతో మరణం ముందగానీ, చనిపోయిన 24గంటల్లో శరీరం మెడికల్ కాలేజీకి అప్పగించాలన్నారు. చనిపోయిన వెంటనే మెడికల్ కాలేజీ వారికి సమాచారమిస్తే దానికి సంబంధించిన ప్రక్రియ తయారు చేసుకొని మన కోసం వేచి ఉంటారన్నారు. దేహదానం వల్ల వైద్య పరిశోధనకు ఉపయోగపడి ఎంతో మంది డాక్టర్లు అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాత ఈ దానాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఏమైనా అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేస్తే ఒక డోనర్ కార్డు(దాత అనుమతి కార్డు)ను ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిని నింపి తన దగ్గర గాని ఇంట్లో వాళ్లకు గాని చెప్పి పెట్టాలన్నారు. ఈ కార్డు లేకున్నా కుటుంబ సభ్యుల అంగీకారంతో దాత మరణానంతరం ఏ దానమైనా చేయవచ్చన్నారు. అవయవ దానం చేసే వారికి ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని అందజేస్తాయని వాకిటి శ్రీధర్ తెలిపారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13 (మనం న్యూస్) : పట్టణంలోని 18వ. వార్డు గాంధీ నగర్‌కు చెందిన దళిత ద్యారపోగు రమేష్, 21వ. వార్డు హరిజన వాడకు చెందిన దళిత ద్యారపోగు సపాయి బాలరాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద, గంధం విజయ్ కుమార్, గంధం పరంజ్యోతి, ద్యారపోగు తిరుపతయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ద్యారపోగు సపాయి శంకర్‌ల ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలుసుకున్నారు. మంత్రి స్పందించి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ద్వారా ఆ కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తన వంతుగా ఒక్కో బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బాధిత కుటుంబల సభ్యులను పరామర్శించి సానూభూతి తెలిపారు. మీ కుటుంబాలకు మంత్రి నిరంజన్ రెడ్డి ఎప్పుడూ తోడుగా ఉంటారని ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, 18వ. వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ, జిల్లా నాయకులు గంధం వరవంద, 19వ.వార్డు కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, యూత్ నాయకులు బంకల రవి, 21వ. వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జీ గంధం విజయ్ కుమార్, 21వ. వార్డు పార్టీ అధ్యక్షులు డి తిరుపతయ్య, టిఆర్ఎస్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి శంకర్ తదితరులు పాల్గొని నివాళ్లు అర్పించారు.

# కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ నంబర్ వన్

- మంత్రి ప్రశాంత్ రెడ్డి



భీంగల్, ఆగస్టు 13, (మనం న్యూస్): కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా కొనసాగుతోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కోనాపుర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి గంగిరెద్దుల వేషం వేసుకుని వచ్చినట్లు ఎలక్షన్లు రాగానే కొంత మంది వచ్చి ఊర్ల మీద పడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతును అరిగోస పెట్టిన కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేస్తుండడం, ధరలు పెంచి పేదల కడుపుకొడుతున్న బిజెపి నాయకులు, పేదల కోసం ధర్నా చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రెండు పార్టీలు రైతులు, పేదల బాగు కోరుతారంటే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మిమోసపోతే మళ్ళీ గోస పడతాం పాత రోజులే పునరావృతం అవుతాయన్నారు. పసుపు బోర్డు పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి రైతులకు అర్వింద్ గుండు చూపెట్టారని ఎద్దేవా చేశారు. గెలిపిస్తే 5 రోజుల్లో తెస్తనన్న పసుపుబోర్డు 5 ఏండ్లు అయినా జాడ లేదని మంత్రి వ్యాఖ్యానించారు. అర్వింద్ మోసపు మాటలు నమ్మి బంగారం లాంటి కవితమ్మను ఓడగొట్టుకున్నామని వ్యాఖ్యానించారు.

## బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్) : పట్టణంలోని 21వ.వార్డుకు చెందిన ద్యారపోగు రమేష్ తాపీ మేస్త్రీ కొన్నిరోజులుగా అనారోగ్యం బాగోలేక శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న 21వ. వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్లు ద్యారపోగు రమేష్ మృతదేహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి దహన సంస్కారాల క్సోం బాధితుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సాహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గంధం కొండలయ్య, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఇంద్ర, నాగన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే 23వ. వార్డుకు చెందిన గుడిమోని బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సీనియర్ నాయకులు నాగరాజు ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి బాలమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందేశారు. కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, అబ్దుల్లా, విజయ్, నాగరాజు(గాంధీ), వెంకటేష్, సేవాదళ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూడి మేఘారెడ్డి ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్): పెద్ద మందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన హరిన నారాయణ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మణిగిల్ల గ్రామ టిఎంఆర్ బృందం సభ్యులు, గ్రామ సర్పంచు సరిత తిరుపతిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నేత తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేఘారెడ్డి తన వంతు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు తన అనుచర గణంతో కలిసి సుంచరమోని వెంకటయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బాలపీరు, తిరుపతి, శేఖర్, సురేష్, బుచ్చన్న, మండ్ల రాములు, రాఘవేందర్, సి. రాములు, బాల్‌రెడ్డి, భగవంతు, బాలయ్య, మన్నెంకొండ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 16న నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం

- ఎమ్మెల్యే షకీల్



బోధన్, ఆగస్టు 13 (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరు కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బూత్ స్థాయి కమిటీ సభ్యులందరూ ఈ సమావేశానికి తప్పకుండ హాజరు కావాలని ఎమ్మెల్యే సూచించారు.

## రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు. నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఇ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,కుంట్లూరు వెంకటేష్ చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, ఖైసర్, మధు గౌడ్, జైపాల్ రెడ్డి, ఆనంద్ రాజ్, పీ.వీ.రావు పాల్గొన్నారు.

## 10 కే ఇండిపెండెన్స్ రన్ ర్యాలీను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులోని ట్యాంక్ బండ్ దగ్గర లైఫ్స్ ఏ పిచ్ ఆధ్వర్యంలో జరిగిన ఇండిపెండెన్స్ రన్, టైమ్డ్ రన్ ఫర్ ఫన్ టూకే,త్రీ కె,ఫైవ్ కే,టెన్ కె రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్త,తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై, వారి చేతుల మీదుగా జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీలేష్ యాదవ్, రఘు గంగిశెట్టి , ముప్పిడి శివ , రిచర్డ్ , వేణు,తదితరులు పాల్గొన్నారు.

## చింతలకుంటలో ఏఐఎన్యూ వైద్యుల అవగాహన శిబిరం



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): ఇటీవలి కాలంలో తరచు ప్రోస్టేట్ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటి విషయంలో ముందునుంచి అప్రమత్తంగా ఉంటూ తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడమే మార్గమని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఏఐఎన్యూ వైద్యులు సూచించారు. చింతలకుంటలోని వాసవీ శ్రీనిలయం గేటెడ్ కమ్యూనిటీలో అవగాహన శిబిరం నిర్వహించారు. దాదాపు వంద మంది వరకు హాజర వ్వగా, అందరికీ ముందుగా పీఎస్ఏ,ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ పరీక్షలు, సీరం క్రియాటినైన్ పరీక్షలు చేశారు. అనంతరం కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్ పలు అంశాలపై మాట్లాడి, అవగాహన కల్పించారు. డాక్టర్స్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పది మందిలో ఒకరికి క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) ఉంటోందన్నారు.ప్రతియేటా 2 లక్షల మం ది డయాలసిస్ స్థాయికి వెళ్తున్నానన్నారు. దీనివల్ల వ్యాధిని ముం దుగానే గుర్తించి, మందులు తీసుకుంటే డయాలసిస్ వరకు పోకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలి



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా పని చేసిన విద్యార్థులు, నిరుద్యోగులు, అధ్యాపకులను బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నిలిమ అన్నారు. గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. చంచల్గూడా జైల్లో అక్రమంగా అరెస్టు చేసిన అధ్యాపకుడు అశోక్ ను డాక్టర్ కోట నీలిమ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి కొంత సమయం అడిగితే ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. పరీక్షలు వాయిదా వేయమని డిమాండ్ చేసిన అభ్యర్థులను అధ్యాపకులను అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రోహిత్ శర్మ

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. వెస్టిండీస్ టూర్లో తన బాధ్యతలు ముగించుకున్న రోహిత్ శర్మ.. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. కెరీర్ తొలినాళ్ల నుంచి తరచూ తిరుమలను దర్శించుకునే అలవాటు ఉన్న హిట్మ్యాన్ శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. కరీబియన్లతో టీ20 సిరీస్ నుంచి రోహిత్ తో పాటు సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాకు విశ్రాంతినివ్వడంతో.. ప్రస్తుతం వీరంతా కుటుంబంతో సరదాగా గడుపుతున్నారు. త్వరలో ఆసియాకప్తో ఆటు వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రోహిత్ తిరుమలను సందర్శించుకోవడం విశేషం.

హిట్మ్యాన్ రాకతో తిరుమల వీధుల్లో అభిమానులు గుమిగూడారు. రోహిత్తో సెల్ఫీలు దిగేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో వారిని నియంత్రించేందుకు సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్గా మారగా.. అభిమానులు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మెగాటోర్నీ ఆరంభానికి ముందు శ్రీవారిని దర్శించుకోవడంతో.. ఇక వరల్డ్కప్లో ప్రత్యర్థులకు మోతే అని అభిప్రాయపడుతున్నారు.

కాగా.. 2019 వన్డే ప్రపంచకప్ ప్రారంభానికి ముందు కూడా రోహిత్ శర్మ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. ఏడుకొండల వాడి ఆశిస్సులు పొందిన రోహిత్.. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఆ మెగాటోర్నీలో రికార్డు స్థాయిలో పరుగుల వరద పారించాడు. ఏకంగా ఐదు శతకాలు బాది అందరికంటే అగ్రస్థానంలో నిలిచాడు. ఈ సారి కూడా సేమ్ సీన్ రిపీట్ కావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.





# వర్షంతో మ్యాచ్కు అంతరాయం.. భారత్ స్కోర్ ఎంతంటే..?

సిరీస్ డిసైడర్ అయిన ఐదో టీ20కి వరుణుడు అంతరాయం కలిగించాడు. 15.5 ఓవర్ల సమయంలో చినుకులు మొదలయ్యాయి. వర్షం పడే సమయానికి 4 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(53 నాటౌట్), కెప్టెన్ హార్దిక్ పాండ్యా(8 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఈ ఫార్మాట్లో సూర్యకు ఇది 15వ హాఫ్ సెంచరీ కావడం విశేషం. టాస్ గెలిచిన భారత్కు శుభారంభం దక్కలేదు. కీలక మ్యాచ్లో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(5), శుభ్మన్ గిల్(9) విఫలమయ్యారు. వీళ్లిద్దరిని అకీల్ హొసేన్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత వచ్చిన తిలక్ వర్మ(27) ధాటిగా ఆడాడు. కానీ, రోస్టన్ చేజ్ అద్భుత క్యాచ్తో వెనుదిరిగాడు. సంజూ శాంసన్ (13 ) మరోసారి తక్కువకే ఔటయ్యాడు.

# లంక ప్రీమియర్ లీగ్లో మరోసారి పాము కలకలం..

## కొద్దిలో బతికిపోయిన బౌలర్



లంక ప్రీమియర్ లీగ్లో ఓ ప్రత్యేక అతిథి పదే పదే దర్శనమిస్తూ ప్లేయర్లను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటీవల ప్రారంభమైన ఈ లీగ్లో ఇప్పటి వరకు 17 మ్యాచ్లు జరగగా.. వాటిలో మూడు సార్లు ప్రత్యేక అతిథి దర్శనమిచ్చింది. అతిథితో ఇబ్బంది ఏంటీ అనుకుంటున్నారా? ఆ గెస్ట్ మరెవరో కాదు.. నాగుపాము! లీగ్ ఆరంభమైన రెండో మ్యాచ్లోనే స్టేడియంలో పాము దర్శనమివ్వగా మ్యాచ్కు కాసేపు అంతరాయం వాటిల్లింది. ఆ తర్వాత మరో మ్యాచ్లోనూ దాదాపు ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. అయితే బౌండ్రీ సమీపంలో కెమరామెన్ కూర్చునే చోట పాము దర్శనమిచ్చింది. ఇక ముచ్చటగా మూడో సారి మైదానంలోకి వచ్చేసిన పాము లంక పేసర్ ఇసూరు ఉడానా బౌలింగ్ చేస్తున్న సమయంలో అతడికి చాలా సమీపం నుంచి వెళ్లింది.

దీంతో ఉలిక్కిపడ్డ ఉడానా అక్కడి నుంచి పక్కకు తప్పుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తున్నాయి. దీంతో అభిమానులు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. 'ఇది బంగ్లాదేశ్ అనుకుంటున్నావా.. నాగిని డ్యాన్స్ చేసేందుకు పదే పదే వస్తున్నావు' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా, సఅది కూడా క్రికెట్ లవర్ అయి ఉంటుందని మరొకరు వ్యాఖ్యానించారు.

# ప్రాణమైన ఆటను వదిలేసి..

## విధి పరీక్షలో నెగ్గిన అసలైన ఆల్రౌండర్



ఒక్కొక్కరిలో ఒక్కో ప్రతిభ దాగుంటుంది. కానీ కొంతమంది అపార ప్రతిభావంతులు ఉంటారు. రెండో కోవకు చెందినవాడే హర్వీందర్ సింగ్ సంధు. క్రికెటర్గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన సంధు ఆ తర్వాత పరిస్థితుల కారణంగా క్యాబ్ డ్రైవర్గా, సింగర్గా, యాక్టర్గా వివిధ రంగాల్లో రాణించాడు. ఒకప్పుడు భారత అండర్-19 జట్టులో సభ్యుడైన హర్వీందర్.. శిఖర్ ధవన్, చతేశ్వర్ పుజారా, ఇషాంత్ శర్మ లాంటి టీమ్ఇండియా క్రికెటర్లతో కలిసి ఆడాడు. ఫాస్ట్బౌలర్ అయిన హర్వీందర్, ధవన్తో రూమ్మేట్గా కొనసాగాడు.

సాఫీగా సాగుతున్న హర్వీందర్సింగ్ కెరీర్లో అనుకోని అవాంతరం ఏర్పడింది. 2006లో రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడుతున్న సమయంలో సంధు మోచేతి గాయానికి గురయ్యాడు. సొంత రాష్ట్రం పంజాబ్ తరఫున ప్రాతినిధ్యం వహించిన హర్వీందర్ గాయం కారణంగా జట్టుకు దూరం కావాల్సి వచ్చింది. దీంతో జాతీయ జట్టుకు ఆడాలన్న కల నెరవేరకుండానే హర్వీందర్ అర్ధాంతరంగా కెరీర్ ముగించాల్సి వచ్చింది.

మెరుగైన చికిత్స కోసం ఆస్ట్రేలియాకు వెళ్లినా సంధు ఆరోగ్యం చాన్నాళ్ల వరకు కుదుటపడలేదు. అక్కడ దవాఖాన బిల్లు చెల్లించడం కోసం సంధు క్యాబ్ డ్రైవర్గా మారాడు. క్యాబ్లో ఒంటరిగా వెళ్లేటప్పుడు పాటలు పాడడం అతడికి అలవాటుగా మారింది. ఇలా ఓవైపు క్యాబ్ నడుపుతూనే సంధు తన చదువు కొనసాగించాడు.

2007 నుంచి క్రికెట్కు పూర్తిగా దూరమైన హర్వీందర్ పూర్తిస్థాయి సింగర్గా మారిపోయాడు. ఇందుకోసం ఏడాదిన్నర పాటు కష్టపడ్డాడు. 2011లో 'దిస్ ఈజ్ హార్డీ సంధు' పేరిట ఆల్బమ్ను విడుదల చేశాడు. సోచ్(2013), జోకర్(2014)తో పాపులర్గా మారిపోయాడు. పటియాలకు చెందిన సంధు 2014లో 'యారాన్ ద క్యాచప్' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు.

83 సినిమాలో మదన్ లాల్గా నటించిన సంధు

1983 క్రికెట్ ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు నేపథ్యంగా వచ్చిన '83' సినిమాలో హర్వీందర్ ఫాస్ట్ బౌలర్ మదన్ లాల్గా నటించి మెప్పించాడు. ఇలా క్రికెటర్గా కెరీర్ మొదలుపెట్టి సంధు సింగర్గా, డ్రైవర్గా, యాక్టర్గా మారిన వైనం ఎందరికో స్ఫూర్తిదాయకం.

# పెళ్లి పీటలెక్కనున్న విశ్వక్సేన్


To all my fans and well-wishers,
The love and support you've shown me over the years have been heartwarming and I'm forever grateful.

Now,I am delighted to share that m all set to enter a new phase in my life.

I'm starting a family!

Details soon...
Thank you for your love, always!

Your Lovingly,
Vishwak Sen



ఫలక్నుమా దాస్ సినిమాతో హీరోగా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు యువ నటుడు విశ్వక్సేన్. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ తన మార్కు మిస్సవకుండా చూసుకుంటున్నాడు. ఈ ఏడాది ధమ్ కీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విశ్వక్సేన్ బ్యాచ్లర్ లైఫ్కు గుడ్ బై చెప్పబోతున్నాడన్న వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్గా మారింది. విశ్వక్సేన్ ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది.

సంవత్సరాల కాలంగా నాపై కురిపిస్తున్న ప్రేమ, మద్దతు అందిస్తున్న నా అభిమానులందరికి, శ్రేయోభిలాషులకు నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని. నా జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నా. ఫ్యామిలీ ప్రయాణాన్ని మొదలుపెడుతున్నా. ఆగస్టు 15న వివరాలు తెలియజేస్తానని పోస్ట్లో రాసుకొచ్చాడు విశ్వక్సేన్. దీంతో విశ్వక్సేన్ పెండ్లి పీటలెక్కడం దాదాపు ఫైనల్ అయిపోయిందని క్లారిటీ ఇచ్చేసినట్టేనని తెలిసిపోతుంది. అయితే కొత్త ఫ్యామిలీ అంటే సినిమా గురించే అయి ఉంటుందని ఓ నెటిజన్ కామెంట్ పెట్టగా.. కొంపదీసి నివేదా పేతురాజ్ ను మా వదిన చేయట్లేదు కదా.. అన్నా అంటూ మరో యూజర్ కామెంట్ పెట్టాడు.మరి ఆగస్టు 15న వివరాలు తెలియజేస్తానని చెప్పిన విశ్వక్ సేన్.. నెటిజన్లు అనుకుంటున్నట్టుగా కొత్త సినిమా కోసమే ఇలా క్యూరియాసిటీ పెంచేందుకు ప్రయత్నిస్తున్నాడా..? లేదంటే నిజంగానే పెళ్లి చేసుకోబోతున్నాడా..? అనేది మరో రెండు రోజులు ఆగితే క్లారిటీ రానుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు మాస్ కా దాస్ విశ్వక్సేన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 . విశ్వక్సేన్ మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 వ సినిమా కూడా చేస్తున్నాడు. దీంతోపాటు అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్ గామి కూడా పూర్తి చేశాడు.

# రామ్, సంజూ భాయ్తో పూరీ జగన్నాథ్



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫుల్ ఎనర్జీతో ఎలాగైనా మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నాడు టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ఎనర్జిటిక్ హీరో రామ్తో డబుల్ ఇస్మార్ట్తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఏదో ఒక ఫొటో రిలీజ్ చేస్తూ అప్డేట్ ఇస్తుంది పూరీ అండ్ ఛార్మీ టీం. తాజాగా బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్, రామ్, ఇతర టీం మెంబర్స్తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. సరదా సాయంత్రం అని క్యాప్షన్ పెట్టాడు రామ్.

మున్నా భాయ్తో పూరీ, రామ్, ఛార్మీ ఫన్ టైం స్టిల్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ షురూ అయినట్టు తెలియజేస్తూ.. రామ్పై ఉస్తాద్ స్టైల్లో వ్యాన్లో వచ్చే సీన్ స్టిల్ షేర్ చేయగా నెట్టింట హల్చల్ చేస్తోంది. ఆ తర్వాత ఛార్మీ కౌర్ హీరో రామ్తో దిగిన సెల్ఫీని షేర్ చేసుకుంటూ.. మొదటి యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ పూర్తయింది. ఇప్పుడిక మరో క్రేజీ షూట్ కోసం ఇండియా దాటే సమయం వచ్చేసింది.. అని ట్వీట్ చేసింది. ఈ లెక్కన పూరీ టీం ప్రస్తుతం విదేశాల్లో ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు నెటిజన్లు.

మనం సినిమా manamcinema

# హెబ్బా పటేల్ సన్డే మూడ్..



కుమారి 21ఎఫ్ ఫేంతో ఎంట్రీ ఇచ్చి కుర్రకారు తనకు ఫిదా అయ్యేలా చేసుకుంది హెబ్బా పటేల్ . ఈ ముంబై భామ గ్లామరస్ పాత్రలు చేస్తూనే.. మరోవైపు పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్తో అందరినీ మెప్పించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తోంది. హెబ్బా పటేల్ఓదెల రైల్వే స్టేషన్లో తన యాక్టింగ్తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సోషల్ మీడియాలో చురుకుగా కనిపించే ఈ భామ అప్పుడప్పుడు హాట్ హాట్ స్టిల్స్తో దర్శనమిస్తుంటుంది. తాజాగా హెబ్బా పటేల్ సన్డే మూడ్ అంటూ బ్లాక్ డ్రెస్లో దిగిన ఫొటోలను షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. హెబ్బాపటేల్ ప్రస్తుతం సతీశ్ పరంవేద డైరెక్షన్లో థ్రిల్లింగ్ లవ్ స్టోరీతో తెరకెక్కుతున్న సందేహం లో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని విష్ణు వర్షిని క్రియేషన్స్ బ్యానర్పై తెరకెక్కిస్తున్నారు. హెబ్బా పటేల్ మరోవైపు తెలిసినవాళ్లు, వల్లన్, ఆద్య సినిమాల్లో నటిస్తోంది. ఈ మూడు సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్స్ రావాల్సి ఉంది. ఈ ఏడాది ఓయ్ ఫేం ఆనంద్ రంగా దర్శకత్వంలో క్రైం, కోర్టు రూం డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన వెబ్ సిరీస్ వ్యవస్థ మెరిసింది. ఈ సిరీస్కు మంచి స్పందన వచ్చింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.